PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd
Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 30 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- గురువారం 30 జనవరి 2025


## మహిళలను చైతన్యవంతులను చేయడంలో బాల వికాస కేంద్రం ముందు ఉంటుంది




3లో

## పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా.. సీఎం రిలీఫ్ ఫండ్: ఎమ్మెల్యే కడియం శ్రీహరి



3లో

# కుంభమేళాలో తొక్కిసలాట




## 20 చేరిన మరణాలు
### కొనసాగుతున్న సహాయ కార్యక్రమాలు

- త్రివేణి సంగమం వద్ద తొక్కిసలాట
- 100 మందికి పైగా గాయాలు
- మోనీ అమావాస్య సందర్భంగా
- 10 కోట్ల మంది భక్తుల రాక
- రద్దీ కారణంగా బారికేడ్ల విరగడంతో ప్రమాదం
- స్పందించిన ముఖ్యమంత్రి యోగి అదిత్యనాధ్
- త్రివేణి సంగమ ఘాట్ లో స్నానాలు నిషేధం
- ఇతర ఘాటలకు భక్తుల మళ్లింపు
- ఇప్పటికే 8 కోట్ల మంది పుణ్య స్నానాలు
- ప్రధాని, రాష్ట్రపతి ఘటనపై దిగ్ర్భాంతి
- ప్రయోగ రాజ్ కు రైళ్లు, బస్సు సర్వీస్ లు రద్దు



**ప్రయోగరాజ్ :** -ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో అంగరంగ వైభవంగా కొనసాగుతున్న మహా కుంభ మేళా లో అపశృతి చోటు చేసుకుంది. త్రివేణి సంగమం వద్ద తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో ఇప్పటివరకు 20మంది భక్తులు మరణించారు. మరో వంద మంది గాయపడ్డారు. మౌని అమావాస్యను పురస్కరించుకుని మూడో అమృత స్నానం కోసం పెద్ద సంఖ్యలో ప్రయాగ్రాజ్ కు భక్తులు తరలిరావడంతో బుధవారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో తొక్కిసలాట చోటుచేసుకుంది. దీంతో సెక్టార్-2లోని భక్తుల తాకిడికి బారికేడ్లు విరిగి భారీ తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో సుమారు 20 మంది మృతిచెందగా .. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని భయపడుతున్నారు. ఘటన జరిగిన వెంటనే స్పందించిన సిబ్బంది.. గాయపడిన వారిని చికిత్స కోసం అంబులెన్సుల్లో సమీప ఆస్పత్రులకు తరలించారు. గాయపడిన వారికి అత్యవసర చికిత్స అందిస్తున్నారు. కాగా ఈ ఘటన జరిగిన వెంటనే త్రివేణి సంగమం ఘాట్ ను మూసివేశారు. ఈ ఘాట్ కు భక్తులు రావద్దని, ఇతర ఘాట్ లలో పుణ్య స్నానాలు ఆచరించాలని మైకులలో ప్రచారం చేశారు.

మిగతా 2లో



## నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి ...

- ఇస్రో వందో ప్రయోగం జీఎస్ఎల్వీ-ఎస్15విజయవంతం..
- నావిగేషన్ ఉపగ్రహం ఎన్వీఎస్-02ను మోసుకెళ్లిన జీఎస్ఎల్వీ
- సరిగ్గా 19 నిమిషాల తర్వాత కక్ష్యలో ప్రవేశపెట్టిన వైనం
- వంద ప్రయోగాలతో సరికొత్త మైలురాయిని చేరుకున్న ఇస్రో
- ఇప్పటి వరకు 548 శాటిలైట్ల ప్రయోగం

2లో

## ఏపీ, తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల

- ఫిబ్రవరి 3న ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల
- ఫిబ్రవరి 27న పోలింగ్ మార్చి 3న చేపట్టనున్న ఓట్ల లెక్కింపు
- తెలుగు రాష్ట్రాల్లో మూడు చొప్పున ఎమ్మెల్సీ స్థానాల్లో ఎన్నికలు



2లో

## పంచాయితీ ఎన్నికలపై కసరత్తు

- ఫిబ్రవరి 2 తరవాత రిపోర్ట్ ఆధారంగా కేబినెట్ చర్చ
- మంత్రులు, అధికారులతో సిఎం రేవంత్ సమీక్ష




**హైదరాబాద్,జనవరి 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** పంచాయతీ ఎన్నికలకు సర్కారు కసరత్తును ముమ్మరం చేసింది. ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధమవుతోంది. అయితే కులగణనకు సంబంధించిన నివేదిక ఇప్పటికే పూర్తయిందని తెలుస్తోంది. ఈ లెక్కన బీసీలకు 42 శాతం సీట్లు రిజర్వ్ అయ్యే అవకాశం ఉందని సమాచారం. మగ్ర కులగణనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం మంత్రులు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాతీయ స్థాయిలో తెలంగాణ నిర్వహించిన సమగ్ర కులగణన సర్వే ప్రశంసలు అందుకుందని సీఎం చెప్పారు. సర్వేను విజయవంతంగా పూర్తి చేసిన అధికారులకు సీఎం అభినందనలు తెలిపారు.సర్వేకు సంబంధించిన ముసాయిదా నివేదిక సిద్ధమైందని, ఫిబ్రవరి 2వ తేదీ నాటికి కేబినెట్ సబ్ కమిటీకి సమర్పిస్తామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ సమావేశానికి రేవంత్‌తో పాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎస్ శాంతికుమారి సహా పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఫిబ్రవరి 2 తరువాత ఇప్పటికే పంచాయితీల్లో గతేడాది 2024, ఫిబ్రవరి1న సర్పంచ్ పదవీకాలం ముగియగా.. ప్రత్యేక అధికార పాలన వచ్చింది. రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే 15 రోజుల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహిం చేందుకు ఎన్నికల కమిషన్ సిద్ధంగా ఉంది.

వివరాలు 2లో

## ఇస్రో వందో రాకెట్ ప్రయోగం



## దేశానికి గొప్ప విజయం : హరీశ్‌రావు

**హైదరాబాద్,29 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇస్రో వందో ప్రయోగం విజయవంతంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు హర్షం వ్యక్తం చేశారు. ఇస్రో వందో రాకెట్ ప్రయోగం భారతదేశానికి ఒక గొప్ప విజయమని ప్రశంసించారు. జీఎస్ఎల్వీ-ఎఫ్15 రాకెట్.. ఎన్వీఎస్-02 ఉపగ్రహాన్ని విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టిందని తెలిపారు. ఎన్వీఎస్-02 ఇస్రో శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన స్వదేశీ నావిగేషన్ ఉపగ్రహ వ్యవస్థ అని.. దీంతో మన సైంటిస్టుల ప్రతిభ అని పేర్కొన్నారు. దేశానికి గర్వకారణమైన రోజు ఇవాళ అని హరీశ్‌రావు ప్రశంసించారు. భారత నావిగేషన్ వ్యవస్థ నావిక్ సిరీస్‌లోని ఈ రెండో ఉపగ్రహం కచ్చితమైన పొజిషన్, వేగం, టైమింగ్‌తో భారత ఉపఖండం అవతల 1500 కి.మీ పరిధి వరకు యూజర్లకు కచ్చితమైన గమన సూచనలు(నావిగేషన్, ముఖ్యంగా నౌకాయానం) అందిస్తుంది. 50.9 మీటర్ల పొడవైన రాకెట్ జీఎస్ఎల్వీ-ఎఫ్12 మిషన్‌లో ఎన్వీఎస్-01

వివరాలు 2లో

## మొదటి విడతలో 72వేల ఇందిరమ్మ ఇళ్లు

- వెంటనే నిర్మాణాలు ప్రారంభించాలన్న మంత్రి



**హైదరాబాద్,జనవరి 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక నుంచి బిల్లుల చెల్లింపు వరకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికత వినియోగిస్తున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి

వివరాలు 2లో

## అర్హులందరికీ ఇళ్లు, రేషన్ కార్డులు ఇవ్వాలి

### - సిఎం రేవంత్ రెడ్డికి బండి సంజయ్ లేఖ



**హైదరాబాద్,జనవరి 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇళ్లు, రేషన్ కార్డులను అర్హులందరికీ అందించక పోవడం దారుణమని కేంద్రవ మంత్రి బండి సంజయ్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన 70లక్షల మంది రైతులుంటే.. ఇప్పటివరకు 65 లక్షల మంది రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేయలేదని చెప్పారు. 10 లక్షల మంది వ్యవసాయ కూలీలుంటే నేటికీ 9 లక్షల 80 వేల మంది రైతుల ఖాతాల్లో డబ్బులు ఎందుకు వేయడంలేదని ప్రశ్నించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంజయ్ లేఖ రాశారు.'40 లక్షల కొత్త రేషన్

వివరాలు 2లో

## కుంభమేళా ఘటనపై సిఎం దిగ్భ్రాంతి

**హైదరాబాద్,జనవరి 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహా కుంభమేళాలో తొక్కిసలాట ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేసారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయినవారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం, ఉత్తర్ ప్రదేశ్ ప్రభుత్వం ఆదుకోవాలని, గాయపడినవారికి సరైన వైద్యం అందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి అవసరమైన సాయం అందించడానికి సిద్ధంగా ఉందన్నారు.

## ఇస్రో వందో రాకెట్ ప్రయోగం

(మొదటి పేజి తరువాయి)

ఉపగ్రహాన్ని గతేడాది మే 29 విజయవంతంగా అంతరిక్షంలోకి ప్రవేశపెట్టింది. నేడు నింగిలోకి దూసుకెళ్లిన 2,250 కిలోల బరువైన ఎన్‌వీఎస్-02 శాటిలైట్‌ను యూఆర్ శాటిలైట్ కేంద్రంలో రూపొందించి అభివృద్ధి పరిచారు. ఇందులో రేజింగ్ పేలోడ్‌కు అదనంగా ఎల్1, ఎల్5 నావిగేషన్ పేలోడ్లు ఉన్నాయి. ఈ ఉపగ్రహం అందించే నావిగేషన్ సమాచారాన్ని గగన తల, భూతల, జల మార్గాల్లో ఉపయోగించుకోవచ్చు. విమానాల నిర్వహణకు, మొబైల్స్‌లో స్థాన ఆధారిత సేవలకు, ఉపగ్రహాల కక్ష్య నిర్ధారణకు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ఆధారిత అప్లికేషన్లకు, ఈ ఉపగ్రహపు నావిగేషన్‌ను వాడుకోవచ్చని ఇస్రో తెలిపింది.

## అర్హులందరికీ ఇళ్లు, రేషన్ కార్డులు ఇవ్వాలి

(మొదటి పేజి తరువాయి)

కార్డులిస్తామని 42,267 మందిని మాత్రమే గుర్తించడం హాస్యాస్పదంగా ఉంది. రాష్ట్రవ్యాప్తంగా 30 లక్షల కుటు ంబాలు అర్హులైనప్పటికీ, నేటికీ ఒక్కరంటే ఒక్కరి కి కూడా ఇంటిని నిర్మించకపోవడం సిగ్గు చేటు. ఇళ్ల నిర్మాణం కోసం రాష్ట్ర బ్జడెట్‌లో రూ.7 వేల కోట్లకుపైగా కేటాయింపులు చేసినా.. నయాపైసా ఖర్చు చేయకపోవడం దారుణం.ముఖ్యమంత్రే ఇచ్చిన హామీలనే అమలు చేయలేకపోతే.. మీ నేతృత్వంలో పనిచేసే అధికారులు ఏ విధంగా జవాబుదారీ తనంతో పనిచేయగలరు?. ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో రాష్ట్ర సర్కార్ విఫలమైంది. ఇకనైనా అర్హులకు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇళ్లను అందించాలి' అని లేఖలో బండి సంజయ్ డిమాండ్ చేశారు.

## వరంగల్‌లో కలకలం రేపుతున్న ఉగ్రవాదుల కదలికలు

**వరంగల్,జనవరి 29 (పిసిడబ్ల్యూ న్యూస్):**వరంగల్‌లో ఉగ్రవాదుల కదలికలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. నగరానికి చెందిన వ్యక్తికి పాకిస్తాన్ ఉగ్రవాదులతో లింకులు ఉన్నట్లు పెద్దఎత్తున ఆరోపణలు గుప్పుమన్నాయి. ఉగ్రవాదుల కదలికల ప్రచారంతో వరంగల్‌లో తీవ్ర కలకలం రేగుతోంది. వరంగల్ జానిపీరీలకు చెందిన జక్రియాకు పాకిస్తాన్ టెర్రరిస్టులతో సంబంధాలు ఉన్నాయని నిఘావర్గాలు అనుమానిస్తున్నాయి. ఈ మేరకు అతన్ని చెన్నై ఎయిర్‌పోర్ట్‌లో పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఈనెల 25న శ్రీలంకకు వెళ్తుండగా.. జక్రియాను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. కాగా, కొంతకాలంగా వరంగల్ శివనగర్ అండర్ బ్రిడ్జ్ వద్ద నిందితుడు జక్రియా బిర్యానీ సెంటర్ నడుపుతున్నట్లు తెలుస్తోంది. అతనికి కొన్నేళ్లుగా పాకిస్తాన్ ఉగ్రవాదులతో సంబంధాలు ఉన్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం

**పెద్దపల్లి, 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** పెద్దపల్లి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి వద్ద కారు కల్వర్టును ఢీ కొట్టింది. ఈ దుర్ఘటనలో కారులో ప్రయాణిస్తున్న 9 మందిలో ఇద్దరు స్పాట్ లోనే చనిపోయారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరొకరి చనిపోయారు. దీంతో మృతుల సంఖ్య ముగ్గురికి చేరింది. మిగిలిన వారికి తీవ్ర గాయాలయ్యాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కూడా రోడ్డు ప్రమాదం జరిగింది. మహదేవపూర్ అయ్యప్ప స్వామి ఆలయం దగ్గర రోడ్డు ప్రమాదం జరిగింది. 353 నేషనల్ హైవేపై అదుపుతప్పి మైలురాయిని బైక్ కొట్టింది. ఒకరికి తీవ్రగాయలు కాగా, మరొకరికి స్వల్ప గాయాలయ్యాయి. ఇద్దరినీ ఆసుపత్రికి తరలించారు.

## త్రిషకు కల్వకంట్ల కవిత అభినందనలు

**హైదరాబాద్,జనవరి 29 (పిసిడబ్ల్యూ న్యూస్):**మహిళల అండర్-19 టీ20 ప్రపంచ కప్ టోర్నీలో రికార్డు సెంచరీతో చరిత్ర సృష్టించిన తెలంగాణ బిడ్డ గొంగడి త్రిషకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అభినందనలు తెలిపారు. ప్రపంచ స్థాయిలో త్రిష సత్తా చాటడం మనందరికీ గర్వకారణం. భవిష్యత్తులో త్రిష మరింత రాణించాలని ఆకాంక్షిస్తున్నట్లు కవిత పేర్కొన్నారు. గత కొంతకాలంగా నిలకడగా రాణిస్తూ అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటుతున్న తెలంగాణ అమ్మాయి గొంగడి త్రిష.. మలేషియాలో జరుగుతున్న అండర్-19 మహిళల ప్రపంచకప్‌లో సరికొత్త చరిత్ర సృష్టించింది. మంగళవారం స్కాట్లాండ్‌తో జరిగిన సూపర్ సిక్స్ పోరులో త్రిష (59 బంతుల్లో 110 నాటౌట్, 13 ఫోర్లు, 4 సిక్సర్లు) 53 బంతుల్లోనే శతకం బాది ఈ టోర్నీలో మొట్టమొదటి సెంచరీ చేసిన క్రికెటర్‌గా తన పేరును రికార్డుల పుస్తకాలలో సువర్ణాక్షరాలతో లిఖించుకుంది. త్రిషతో పాటు మరో ఓపెనర్ కమిలిని (42 బంతుల్లో 51, 9 ఫోర్లు) మెరవడంతో మొదట బ్యాటింగ్ చేసిన భారత్.. నిర్ణీత 20 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 208 పరుగుల భారీ స్కోరు చేసిన సంగతి తెలిసిందే.



# మహా కుంభమేళాలో తొక్కిసలాట

(మొదటి పేజి తరువాయి)

ఇది ఇలా ఉంటే . ఈ ఘటన పట్ల ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. సమగ్ర విచారణకు ఆదేశించింది. సమాచారం అందిన వెంటనే పోలీసులు, విపత్తు నిర్వహణ సిబ్బంది రంగంలోకి దిగారు. సహాయక చర్యలు చేపట్టారు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ మహాకుంభ మేళాలో సంగం ఒడ్డున జరిగిన తొక్కిసలాటపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్పందించారు. సంగం, అఖారా మార్గ్ వద్ద భక్తుల రద్దీ అధికంగా ఉందని తెలిపారు. ప్రజలు పుకార్లను నమ్మవద్దని విజ్ఞప్తి చేస్తూ, పోలీసులు, పరిపాలనా యంత్రాంగం అప్రమత్తంగా పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు. భక్తులు ఎక్కడ ఉన్నా అక్కడే స్నానం చేయొచ్చని, ప్రత్యేకంగా త్రివేణి సంగమం వద్దకే రావాల్సిన అవసరం లేదని సీఎం యోగి తెలిపారు.

### ఏకంగా 8 కోటి పుణ్య స్నానాలు..

మీడియాతో మాట్లాడిన సీఎం యోగి ఆదిత్యనాథ్.. మహాకుంభం మేళాలో నిన్న ఒక్కరోజే 5.5 కోట్ల మంది పవిత్ర స్నానం చేశారని వెల్లడించారు అలాగే మోనీ అమవాస్య సందర్భంగా సుమారు 10 కోట్ల మంది భక్తులు రానుండటంతో రద్దీ వల్ల సంగం వద్ద ఒత్తిడి పెరిగిందని చెప్పారు. పరిపాలనా యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరిస్తోందని, భక్తుల భద్రత కోసం అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. బుధవారం ఉదయం అఖారా మార్గ్‌లోని బారికేడ్లను దాటేందుకు ప్రయత్నించిన భక్తుల కారణంగా తొక్కిసలాట జరిగిందని సీఎం యోగి వివరించారు. ఈ ఘటనలో కొందరు భక్తులు గాయపడగా, వారిని వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందించినట్లు తెలిపారు. స్థానిక పరిపాలనా అధికారులు భద్రతా చర్యలు మరింత కట్టుదిట్టం చేశారని చెప్పారు. ఇక నేటి ఉదయానికే వివిధ ఘాట్ లలో సుమారు ఎనిమిది కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరించారన్నారు.
ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళాలో తొక్కిసలాటతో అఖాడా పరిషత్ కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది. మౌని అమావాస్య సందర్భంగా అమృత స్నానాలు ఆచరించాలన్న నిర్ణయాన్ని రద్దు చేసుకుంటున్నట్లు పరిషత్ అధ్యక్షుడు రవింద్ర పూరి వెల్లడించారు. వసంత పంచమి రోజున స్నానానికి రావాలని విజ్ఞప్తి చేశారు. నాగసాధువులు, అఖడాలు తమ తమ గుడారాలలోనే ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. "ఈ సంఘటన జరిగినందుకు మేము బాధపడుతున్నాము. వేలాది మంది భక్తులు మా వెంట ఉన్నారు%ా% ప్రజల ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకుని, ఈ రోజు



స్నానంలో అఖాడా పరిషత్ పాల్గొనకూడదని నిర్ణయించుకున్నాం. ప్రజలకు నా విజ్ఞప్తి, ఈ రోజు కాకుండా వసంత పంచమి రోజు స్నానానికి రావాలి" అని పూరి చెప్పారు.

### రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి..

ఈ ఘటనపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధానమంత్రి నరేంద్రమోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "ప్రయాగ్జ్ మహా కుంభమేళాలో తొక్కిసలాట ఘటన బాధాకరం. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా అని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందిస్తూ, ఈ ఘటన కలచివేసిందని, అక్కడి పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటోన్నానని అన్నారు. మృతుల కుటుంబాలకు సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు. "ప్రయాగ్జ్ మహా కుంభమేళా లో చోటుచేసుకున్న విషాదం తీవ్ర విచారకరం. ఈ ఘటనతో తమ ప్రియమైన వారిని కోల్పోయిన భక్తులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా. బాధితులకు స్థానిక యంత్రాంగం అన్నివిధాలా సాయం చేస్తోంది. దీని గురించి ఉత్తరప్రదేశ్ ముఖ్య మంత్రి యోగి ఆదిత్యనాథ్ తోనూ మాట్లాడా. రాష్ట్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాఅని ట్వీట్ చేశారు.

### నిర్వహణ లోపంతోనే తొక్కిసలాట:రాహుల్ గాంధీ

ఈ ఘటన పట్ల లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధినేత మల్లికార్జున్ ఖర్గే స్పందించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. గాయపడ్డ వాళ్లు వేగంగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారికి మెరుగైన వైద్య సహాయాన్ని అందజేయాలని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి సూచించారు. నిర్వహణ లోపలే దీనికి కారణమని రాహుల్ గాంధీ, ఖర్గే వ్యాఖ్యానించారు. అమృత్ స్నాన్ చేయడానికి దేశం నలుమూలల నుంచి కోట్లాదిమంది భక్తులు వస్తారని తెలిసి కూడా అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఆరోపించారు. సామాన్య భక్తుల కంటే వీఐపీల సేవలో అధికారులు తరించారని విమర్శించారు. మహా కుంభమేళా ముగియడానికి ఇంకా చాలా సమయం ఉందని, అమృత్ స్నాన ఘడియలు, తేదీలు ఇంకా ఉన్నాయని, ఇలాంటి తప్పులు పునరావృతం కాకుండా ముందు జాగ్రత్తలను తీసుకోవాలని రాహుల్ గాంధీ సూచించారు. వీఐపీ కల్చర్‌కు ఫుల్ స్టాప్ పెట్టాలని, సామాన్యులకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. క్షతగాత్రులకు వీలైనంత సహాయం అందజేయాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.

### ప్రత్యక రైళ్లు.. బస్సులు రద్దు

మౌని అమావాస్య సందర్భంగా కుంభమేళా లో విపరీతమైన రద్దీ కారణంగా తొక్కిసలాట తో దీనదయాళ్ ఉపాధ్యాయ్ జంక్షన్ నుంచి ప్రయాగ్ రాజ్ వెళ్లడానికి ఏర్పాటుచేసిన ప్రత్యేక రైళ్లను నిలిపివేసినట్లు పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ రైల్వే డివిజన్ కమర్షియల్ మేనేజర్ మనీష్ కుమార్ తెలిపారు. అధికారుల నుంచి తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు సాధారణ రైళ్లు మాత్రమే ప్రజలకు అందుబాటులో ఉంటాయని అన్నారు.పుణ్యస్నానాలు ఆచరించేందుకు త్రివేణి సంగమం ఘాటు భక్తులు వస్తున్న వాహనాలు, బస్సులను ప్రయాగ్జ్ సరిహద్దుల్లో 24 గంటల పాటు నిలిపివేశామన్నారు జిల్లా మేజిస్ట్రేట్ దినేష్ చంద్ర పేర్కొన్నారు. కుంభమేళా ప్రాంతంలో ఇప్పటికే పది కోట్ల మంది ప్రజలు ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తుండడంతో 24 గంటల పాటు ఇతరులను అనుమతించట్లేదని పేర్కొన్నారు. మరోవైపు.. ఇతర ప్రాంతాల నుంచి ప్రయాగ్ కు వస్తున్న రైలు సర్వీస్ లను ఆపివేయలేదని భారతీయ రైల్వే అధికారులు తెలిపారు అయితే ప్రయోగలో రద్దీ దృష్ట్యా దీన్ దయాళ్ స్టేషన్ లోనే నిలిపివేస్తున్నామన్నారు.. ఇక్కడ పరిస్థితి చక్కబడిన తర్వాతే రైళ్లను ప్రయోగకు నడుపుతామన్నారు.. ఇక తిరుగు ప్రయాణం కోసం ప్రయాగ్రాజ్ నుంచి భక్తులను తిరిగి తీసుకువెళ్లేందుకు అదనంగా దాదాపు 360 ప్రత్యేక రైళ్లను ఏర్పాటుచేశామన్నారు. రైల్వేస్టేషన్లో రద్దీని ఎప్పటికప్పుడు నివారించడానికి తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలు భద్రతా నియమాలు పాటించి తమతో సహకరించాలని కోరారు.

## నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి



**తిరుపతి,జనవరి 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో బుధవారం ఓ సరికొత్త మైలురాయిని చేరుకుంది. రెండోతరం నావిగేషన్ శాటిలైట్‌ను విజయవంతంగా కక్ష్యలో ప్రవేశపెట్టింది. ఇస్రోకు ఇది వందో ప్రయోగం. శ్రీహరికోటలోని సతీశ్‌ధావన్ స్పేస్ సెంటర్ (షార్)లోని రెండో లాంచ్‌ప్యాడ్ నుంచి ఈ తెల్లవారుజామున 6.23 గంటలకు నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి దూసుకెళ్లిన జియోసింక్రనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్-ఎఫ్ 15 (జీఎస్ఎల్‌వీ-ఎఫ్ 15).. తాను మోసుకెళ్లిన ఎన్‌వీఎస్-02 ఉపగ్రహాన్ని సరిగ్గా 19 నిమిషాల తర్వాత 322.93 కిలోమీటర్ల దూరంలోని కక్ష్యలో విజయవంతంగా ప్రవేశపెట్టింది.ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ మాట్లాడుతూ.. ఇస్రో ఇప్పటి వరకు 100 ప్రయోగాల్లో ఆరు జనరేషన్లకు చెందిన 548 శాటిలైట్లను ప్రయోగించినట్టు తెలిపారు. వీటి మొత్తం బరువు 120 టన్నులని పేర్కొన్నారు. వీటిలో 433 విదేశీ ఉపగ్రహాలు ఉన్నట్టు వివరించారు. ఇస్రో ప్రయోగించిన ఉపగ్రహాల్లో మూడు చంద్రయాన్ మిషన్లు, మార్స్ ఆర్బిటర్ మిషన్, ఆదిత్య ఎల్1, ఒకే ప్రయోగంలో 104 శాటిలైట్లు, నావిగేషన్, భూ పర్యవేక్షణ ఉపగ్రహాలు ఉన్నట్టు తెలిపారు.కాగా, తాజాగా కక్ష్యలో ప్రవేశపెట్టిన ఎన్‌వీఎస్-02 ఉపగ్రహం ఇస్రో శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన స్వదేశీ నావిగేషన్ ఉపగ్రహ వ్యవస్థ. దీని బరువు 2,250 కిలోలు. ఇస్రో చీఫ్‌గా బాధ్యతలు చేపట్టిన వి.నారాయణన్‌కు ఇది మొదటి ప్రయోగం. వ్యవసాయంలో సాంకేతికత, విమానాల నిర్వహణ, మొబైల్ పరికరాల్లో లొకేషన్ తదితర సేవలను ఈ ఉపగ్రహం అందిస్తుంది.

## ఏపీ, తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల



**హైదరాబాద్,జనవరి 29 (పిసిడబ్ల్యూ న్యూస్):**ఏపీ, తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైంది. ఫిబ్రవరి 3న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. ఫిబ్రవరి 27న పోలింగ్ ఉంటుంది. మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను రిలీజ్ చేసింది. కాగా, రెండు తెలుగు రాష్ట్రాల్లో మూడు చొప్పున ఎమ్మెల్సీ స్థానాల్లో ఎన్నికలు జరగనున్నాయి. తెలంగాణలో మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ ఉపాధ్యాయ నియోజక వర్గానికి ఎన్నికలు నిర్వహించనున్నారు. అదే స్థానంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు కూడా జరగనున్నాయి. వీటితో పాటు వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గానికి కూడా ఎన్నికలు నిర్వహించనున్నారు. అటు ఏపీలో ఉమ్మడి ఉభయగోదావరి, కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గాలకు ఎన్నికలు జరగనున్నాయి. అలాగే శ్రీకాకుళం-విజయనగరం-విశాఖపట్నం ఉపాధ్యాయ నియోజక వర్గానికి ఎన్నికలు నిర్వహించేందుకు ఈసీ షెడ్యూల్ విడుదల చేసింది.

## మొదటి విడతలో 72వేల ఇందిరమ్మ ఇళ్లు

(మొదటి పేజి తరువాయి)

శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. మొదటి విడతలో మంజూరైన 72 వేల ఇళ్ల నిర్మాణాలు వెంటనే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఎలాంటి అక్రమాలు, అవినీతికి తావులేకుండా లబ్దిదారులకు మేలు చేకూరేలా సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా వాడుకోవాలని మంత్రి సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతి, బిల్లుల చెల్లింపులను ఎక్కడి నుంచైనా నిరంతరం పర్యవేక్షించడానికి ఏఐని వినియోగించాలన్నారు. పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక కోసం ప్రత్యేక యాప్ ద్వారా సర్వే చేసినట్లు మంత్రి వివరించారు. మొబైల్ యాప్ సర్వే వివరాలను క్లౌడ్ ఆధారిత ఏఐ సాంకేతిక పరిజ్ఞానంతో సరిపోల్చి.. అనర్హులను గుర్తించాలని అధికారులకు సూచించారు. లబ్దిదారులకు బిల్లుల చెల్లింపుల్లో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

## పంచాయితీ ఎన్నికలపై కసరత్తు

(మొదటి పేజి తరువాయి)

ఈ మేరకు ఓటర్ల జాబితాలను సైతం సిద్ధం చేసిన విషయం తెలిసిందే. పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో ప్రస్తుతం స్పెషల్ ఆఫీసర్ల పాలనలో ఉన్నాయి. దీంతో ప్లలెలకు కేంద్రం నుంచి గ్రాంట్లు రావడం లేదు. త్వరగా ఎలక్షన్లు నిర్వహిస్తే కేంద్రం నిధులు వస్తాయి. ఫిబ్రవరి 2న కేబినెట్ సబ్ కమిటీకి రిపోర్టు అందితే.. ఆ నివేదికపై చర్చించేందుకు రాష్ట్ర మంత్రివర్గం సమావేశమై దానిని ఆమోదిస్తుంది. తర్వాత బీసీ గణనకు సంబంధించిన బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి రిజర్వేషన్లు ఖరారు చేసే అవకాశం ఉంటుంది. అదే సమయంలో ఎలాంటి అడ్డంకులు రాకుండా ఉండేందుకు న్యాయనిపుణులతో రివ్యూ చేయించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ప్రకియను ఫిబ్రవరి రెండో వారంలోగా నిర్వహించాలని నెలాఖరులోగా పంచాయతీ ఎన్నికలు పూర్తి చేయాలని భావిస్తున్నట్టు ప్రచారం సాగుతోంది. ఫిబ్రవరి 2లోపు డెడికేషన్ కమిషన్ రిపోర్టు ఇవ్వనుంది. రిపోర్టు వచ్చిన తర్వాత మరోసారి అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించనున్నారు. మరోవైపు ఫిబ్రవరిలోనే పంచాయితీ ఎన్నికలు నిర్వహించాలనే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఈ సమావేశంలో పంచాయితీరాజ్ ఎన్నికలపై ఓ నిర్ణయం తీసుకుంటారని అంతా భావించారు. కానీ పంచాయతీ ఎన్నికలపై తెలంగాణ ప్రభుత్వం తర్జన భర్జనకు గురవుతోంది. ఫిబ్రవరి 2 లోపు కేబినెట్ సబ్ కమిటీకి అందిస్తామని డెడికేషన్ కమిషన్ ప్రభుత్వానికి తెలిపింది. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 2 తరువాత మరోసారి సమావేశమై పంచాయతీ ఎన్నికలపై ఓ నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల పెంపుకు ఉన్న అవకాశాలను ప్రభుత్వం అన్వేషిస్తోంది. రిజర్వేషన్లపై పాత పద్ధతిలోనే వెళ్లాలా లేక న్యాయ స్థానాలలో పెంచుకునే అవకాశం పొందాలా అనేదానిపై సర్కార్ తర్జన భర్జనకు గురవుతోంది. న్యాయ నిపుణుల సలహా మేరకు ముందుకు వెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే పంచాయితీల్లో గతేడాది 2024, ఫిబ్రవరి1న సర్పంచ్ పదవీకాలం ముగియగా.. ప్రత్యేక అధికార పాలన వచ్చింది. రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే 15 రోజుల్లో ఎలక్షన్స్ నిర్వహిస్తామని ఎన్నికల సంఘం అధికారులు చెబుతున్నారు.

## కోర్టు తీర్పును వక్రీకరించి ప్రచారం చేశారు

**• ఎక్స్ వేదికగా జానిమాస్టర్ ట్వీట్**



**హైదరాబాద్,జనవరి 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** టాలీవుడ్ టాప్ డ్యాన్స్ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్‌గా మారారు. జూనియర్ కొరియోగ్రాఫర్‌పై లైంగిక వేధింపుల కేసులో అరెస్టై.. బెయిల్‌పై బయటకొచ్చిన ఆయన.. తాజాగా సంచలన ట్వీట్ చేశారు. ఈ ట్వీట్ ఇప్పుడు సెన్సేషనల్‌గా మారింది. సోషల్ మీడియాలో పోస్ట్ ఎవరిని ఉద్దేశించి చేశారు.. ఆయన అంతలా రియాక్ట్ అవడానికి కారణం ఏంటి ఈ కథనంలో తెలుసుకుందాం. అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొన్న జానీ మాస్టర్.. కొన్నాళ్లు జైలు జీవితం గడిపారు. ఆ తరువాత బెయిల్‌పై బయటకొచ్చారు. కానీ, ఈ వ్యవహారంతో జానీ మాస్టర్ స్టార్ డమ్ మొత్తం కొలాప్స్ అయిపోయింది. బాధిత యువతి 'మా' అసోసియేషన్‌లో ఫిర్యాదు ఇవ్వడంతో.. 'మా' అసోసియేషన్ ఆయనపై చర్యలు తీసుకుంది. డ్యాన్స్ అసోసియేషన్ యూనియన్ అధ్యక్షుడిగా జానీ మాస్టర్‌ని తొలగించింది. ఆ తరువాత నేషనల్ అవార్డ్ సైతం వెనక్కి తీసుకున్నారు. అయితే, జానీ మాస్టర్‌ను అధ్యక్ష పదవి నుంచి తొలగించిన క్రమంలో మా అసోసియేషన్ కొత్త అధ్యక్షుడి కోసం ఎన్నికలు నిర్వహించింది. ఈ ఎన్నికలపై జానీ మాస్టర్ కోర్టును ఆశ్రయించారు. ఇక్కడ కూడా జానీ మాస్టర్‌కు ఎదురు దెబ్బ తగిలింది. పిటిషన్‌ను కొట్టేసింది. ఈ క్రమంలో సినీ పరిశ్రమకు చెందిన పలువురు కోర్టు తీర్పును వక్రీకరించి ప్రచారం చేస్తున్నారంటూ జానీ మాస్టర్ రియాక్ట్ అయ్యాడు. వారి తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తూ.. ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.

# మహిళలను చైతన్యవంతులను చేయడంలో బాల వికాస కేంద్రం ముందు ఉంటుంది

- బాల వికాస సేవలు అభినందనీయం ● ప్రజల సమష్టి కృషితోనే సమాజం అభివృద్ధి చెందుతుంది ● ఎంపీ డా.కడియం కావ్య




**హనుమకొండ, జనవరి 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహిళలను చైతన్యవంతులను చేయడంలో బాల వికాస కేంద్రం ముందుంటుందని, మహిళల ఆర్థికాభివృద్ధికి సంస్థ నిర్వాహకులు కృషిచేయడం అభినందనీయమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. ఫాతిమా నగర్, బాలవికాస కేంద్రంలో నిర్వహించిన బాలవికాస రాష్ట్ర స్థాయి మహిళా సభకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. బాల వికాస కేంద్రం మహిళల అభివృద్ధి కొరకు పాటుపడుతుందని అన్నారు. ఎక్కడైతే మహిళలు చైతన్యవంతులుగా ఉంటారో అక్కడే అభివృద్ధి ఉంటుందని తెలిపారు. మహిళా సాధికారత అనేది విద్య, ఆర్థిక స్థితిగతి పైన ఆధారపడి ఉంటుందని స్పష్టం చేసారు. మనం ఎంత పెదరికంలో ఉన్నా చదువు ఒక్కటే మనల్ని ముందుకు తీసుకువెళ్తుందని తెలియజేసారు. మహిళలు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మీరు నమ్మిన రంగంలో అభివృద్ధి సాధించాలన్నారు. ప్రతి గ్రామంలో బాల వికాస అభివృద్ధి కనిపిస్తుందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా బాల వికాస సంస్థ తన సేవలను మరింత విస్తృతం చేయాలని ఎంపీ పేర్కొన్నారు. ఈ కేంద్రం ద్వారా ఎంతో మందికి లబ్ధి చేకూరిందని, రానున్న రోజుల్లో ప్రజలకు మరిన్ని సేవలందించాలని కోరారు.జనవికాస అధ్యక్షులు లూర్థుమర్రి రెడ్డి, జనవికాస మెంబర్ హరీశ్, బాల వికాస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శౌరి రెడ్డి, సిఎస్ఆర్బి డైరెక్టర్ రాహుల్, పిడిటిసి డైరెక్టర్ సునీత, ఎన్ ఐ ఆర్ డి రిసోర్స్ పర్సన్ సుధీర్ మహిళ లీడర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇది మహిళా సాధికారత ప్రభుత్వం..

- పురుషులతో సమాన హక్కులను కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం
- మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా ప్రత్యేక కృషి చేస్తా..
- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి




**హనుమకొండ, జనవరి 29 (పిసిడబ్ల్యూ న్యూస్):**కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేల కృషి చేస్తున్నదని,ఇది మహిళా సాధికారత ప్రభుత్వమని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. బుధవారం ఫాతిమా నగర్ బాల వికాస పి డి టి సి లో జరిగిన "బాల వికాస్ రాష్ట్ర స్థాయి మహిళా మహాసభ లో ముఖ్య అతిథులుగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్యతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బాల వికాస్ సంస్థ ద్వారా చాలా మంది మహిళలు స్వయా ప్రాతిపదికన జీవిస్తున్నారని, మహిళల అభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్నదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మహిళలకు మహలక్ష్మి పథకం, ఇందిరా మహిళ శక్తి క్యాంటిన్ లు లాంటి మహిళా సాధికారత కార్యక్రమాలను ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. మహిళంటే పోరాటాల పురిటి గడ్డ వరంగల్ రాణి రుద్రమదేవి గుర్తుకు వస్తుందని అన్నారు. జిల్లాలో పాలన అధికారులలో మహిళలే అధికంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జన వికాస అధ్యక్షులు లూర్థుమర్రి రెడ్డి, జనవికాస మెంబర్ హరీశ్, బాల వికాస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శౌరి రెడ్డి, సిఎస్ఆర్బి డైరెక్టర్ రాహుల్, పిడిటిసి డైరెక్టర్ సునీత, ఎన్ఐ ఆర్డి రిసోర్స్ పర్సన్ సుధీర్ మహిళ లీడర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లక్ష డప్పులు, వేల గొంతులు కార్యక్రమానికి '40 డప్పులు" అందించిన కార్పొరేటర్ విజయశ్రీ-రజాలి

- ఫిబ్రవరి 7న జరిగే 'లక్ష డప్పులు, వేల గొంతులు" మహాజన సభను విజయవంతం చేయాలని కార్పొరేటర్ విజయ్ శ్రీ-సయ్యద్ రజాలి పిలుపు



**హనుమకొండ, జనవరి 29 (పిసిడబ్ల్యూ న్యూస్):**హలో మాదిగ చలో హైదరాబాద్ ఫిబ్రవరి 7 తారీఖున జాతీయ బహుజన నాయకుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత మాదిగ ఎస్సీ వర్గీకరణ కోసం అనుక్షణం పోరాడే నాయకుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు లక్ష డప్పులు, 1000 గొంతులు కార్యక్రమానికి తమ వంతు సహాయంగా '40 డప్పుల"ను 63వ డివిజన్ కార్పొరేటర్ విజయ్ శ్రీ-సయ్యద్ రజాలి బహుకరించారు. ఈ మహాజన సభ కు బహుజనులు దళిత బిడ్డలు యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయం చేయాలని కోరుతూ.. కార్పొరేటర్ విజయశ్రీ-రజాలి డప్పు చాటించుకుంటూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు గబ్బటి శ్రీనివాస్, ఆరూరి సాంబయ్య, బొల్లె కుమార్ స్వామి, సిరిపాక కుమార్ స్వామి, పోగుల రాకేష్, బర్గల వినయ్, దీన రేణిగుంట్ల మహేష్, పర్వీన్ ఖాన్ బిలాల్, బబ్లు, తబ్బు, తదితరులు పాల్గొన్నారు.



# పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా.. సీఎం రిలీఫ్ ఫండ్: ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**హనుమకొండ, జనవరి 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆర్థిక భరోసాగా నిలబడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాల ను నిలబడుతున్నాయని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బుధవారం ధర్మసాగర్ మండలం పెద్దపెండ్యాల గ్రామానికి చెందిన ఏ.సుమలత అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం ఎమ్మెల్యే దృషికి రావడంతో వారికీ ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు అయిన రూ. 2 లక్షల 50వేల రూపాయల ఎల్ఓసి ని హన్మకొండ కనకదుర్గ కాలనిలోని ఎమ్మెల్యే నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని అన్నారు. ఆరోగ్య శ్రీ లో వర్తించని వ్యాధులకు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు వైద్యానికి అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయాన్ని బాధితులకు అందిస్తోందని అన్నారు. ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే శ్రీహరి కృషి.. బ్యాంకు ఏర్పాటుకు అనుమతులు..

- 35ఏళ్ల తర్వాత జఫర్ గడ్‌లో బ్యాంక్ ఏర్పాటు అనుమతులు





**హనుమకొండ, జనవరి 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** జఫర్ గడ్ మండల ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కళ ఎట్టకేలకు నెరవేరబోతుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. జఫర్ గడ్ మండల కేంద్రంలో మంజూరు అయిన బ్యాంక్ అఫ్ బరోడా బ్రాంచ్ ఏర్పాటుకు కావాల్సిన భవనాలను సంబంధిత బ్యాంక్ ఆర్ఎం, బ్రాంచ్ మేనేజర్ ఇతర అధికారులతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దాదాపు 35ఏళ్ల తర్వాత జఫర్ గడ్ మండల కేంద్రంలో బ్యాంక్ ఏర్పాటు కాబోతుందని తెలిపారు. జఫర్ గడ్ మండల ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు అనేక సార్లు బ్యాంక్ అధికారుల వద్దకు వెళ్లి పలుసార్లు విజ్ఞప్తి చేయగా బ్యాంక్ అఫ్ బరోడా బ్రాంచ్ ఏర్పాటుకు ముందుకు వచ్చిందని తెలిపారు. బ్రాంచ్ ఏర్పాటుకు సంబందించి ఆర్బీఐ అనుమతులు వచ్చాయని అన్నారు. జఫర్ గడ్ మండలంలో బ్యాంక్ అఫ్ బరోడా బ్రాంచ్ ఏర్పాటుకు మండల కేంద్రంలోని పాత గ్రామ పంచాయతీ భవనాన్ని మరియు మరో రెండు భవనాలను పరిశీలించారు. అందులో మెయిన్ రోడ్డుపై నిర్మాణంలో ఉన్న భవనంలో బ్యాంక్ ఏర్పాటు చేసేందుకు అధికారులు అంగీకరించారు. వెంటనే భవన యజమానితో బ్యాంక్ ఏర్పాటుకు అవసరమైన పనులను వెంటనే పూర్తి చెయాలని సూచించారు. బ్యాంక్ అధికారులు, భవన యాజమాని సమన్వయంతో త్వరితగతిన పనులు పూర్తి చేసి ఫిబ్రవరి 24న బ్యాంక్ ప్రారంభోత్సవం అయ్యే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్యశాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తామని వచ్చే ఫోన్ కాల్స్ పట్ల జాగ్రత్త!

**హనుమకొండ, జనవరి 29 (పిసిడబ్ల్యూ న్యూస్):**వైద్య ఆరోగ్యశాఖలో రెగ్యులర్ ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ వ్రాత పరీక్ష రాసినటువంటి అభ్యర్థులకు ఎన్ హెచ్ ఎం నుంచి మాట్లాడుతున్నామని ఫోన్ కాల్స్ వస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందని ఇలాంటి ఫోన్ కాల్స్ ను నమ్మి మోసపోవద్దని హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య ఒక ప్రకటనలో సూచించారు. ఈ విషయాన్ని రాష్ట్ర అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగిందని, ఇటీవల రాష్ట్రస్థాయిలో ఖాళీగా ఉన్న స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టుల పోస్టులకు వ్రాత పరీక్ష నిర్వహించడం జరిగిందని దీనిని ఆసరాగా చేసుకుని కొందరు ఇలాంటి ఫేక్ కాల్స్ చేస్తున్నారని దయచేసి ఎవరు కూడా వీటిని నమ్మి మోసపోవద్దని డాక్టర్ అప్పయ్య సూచించారు. ఇలాంటి కాల్స్ వచ్చినట్లయితే వారు తమ దగ్గరలోని పోలీస్ స్టేషన్ లేదా సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేయాలని ఆయన సూచించారు.

# ఏనుమాముల మార్కెట్ కమిటీ నియామకం

- చైర్మన్‌గా ఎర్ర ప్రియాంక, వైస్ చైర్మన్‌గా బండి జనార్ధన్
- 18 మందితో పూర్తి స్థాయి కమిటీ



**హనుమకొండ, జనవరి 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ ఏనుమాముల మార్కెట్ కమిటీని ప్రభుత్వం ప్రకటించింది. చైర్మన్ గా ఎర్ర ప్రియాంక, వైస్ చైర్మన్ గా బండి జనార్ధన్ తో పాటు మొత్తం 18 మందితో పూర్తి స్థాయి కమిటీనీ నియామిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సభ్యులుగా గాదరబోయిన రవి, దనేకుల రాంబాబు, చల్లా వాసుదేవ రెడ్డి, గొడుగు భిక్షపతి, బాధవత్ నరసింహ నాయక్, ఆకుల రుద్రప్రసాద్, బొడ్డు ప్రదీప్ కుమార్, కత్తి సంపత్, ఎండీ సబీరా, అచ్చ నాగరాజు, దుగ్యాల గోపాల్ రావు, గజ్జెల శ్యామ్ సుందర్ తో పాటు జిల్లా మార్కెటింగ్ అధికారి, ఖిలా వరంగల్ పీఏసీఎస్ చైర్మన్, ఏడీఏ వరంగల్, గ్రేటర్ వరంగల మేయర్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీ కాలపరిమితి రెండేళ్ల పాటు వుంటుంది.

# ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును కలిసిన చైర్మన్ ఎర్ర ప్రియాంక - పులి అనిల్



**హనుమకొండ, జనవరి 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ సుబేదారి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో బుధవారం వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా ఎర్ర ప్రియాంక - పులి అనిల్ నియమితులైన సందర్భాన్ని పురస్కరించుకొని, వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజుని మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు చైర్మన్ ఎర్ర ప్రియాంక - పులి అనిల్ కు శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు.

# ఎమ్మెల్యే శ్రీహరిని కలిసిన జిడబ్ల్యుఎంసి డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి



**హనుమకొండ, జనవరి 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ కనకదుర్గ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని గ్రేటర్ వరంగల్ డిప్యూటీ కమిషనర్, స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ ఇంచార్జ్ కమిషనర్ కృష్ణారెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ మొట్ట మొదటి కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ఎన్. కృష్ణారెడ్డికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరి సహకారంతో స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపించాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి సూచించారు.

# బీఆర్ఎస్ కార్పొరేటర్లతో ప్రత్యేక సమావేశం



**హనుమకొండ, జనవరి 29 (పిసిడబ్ల్యూ న్యూస్):**గ్రేటర్ వరంగల్ కౌన్సిల్ సమావేశం నేపథ్యంలో బుధవారం బాల సముద్రంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో భారత రాష్ట్ర సమితి పార్టీ కి చెందిన కార్పొరేటర్లతో మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి శాసనమండలి సభ్యులు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సైతం హాజరుయ్యారు. అదే విధంగా డివిజన్ లో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, నగర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కౌన్సిల్లో చర్చించాల్సిన తీరుపై కార్పొరేటర్లకు దిశా నిర్దేశం చేశారు.

# రోడ్డు భద్రతా మాసోత్సవం

## - సీఐ సాయి రమణ, ఎస్ఐ రఘుపతి

**ఖానాపురం, జనవరి 29,(పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపురం మండలకేంద్రంలో జాతీయ రహదారి పై రోడ్డు భద్రతా మాసోత్సవం లో భాగంగా సీఐ దుగ్గొండి, సాయి రమణ, ఖానాపూర్ ఎస్ ఐ రఘుపతి, ప్రొబేషనరీ ఎస్ఐ హేమలత ల ఆద్వర్యంలో, స్కూల్ బస్ డ్రైవర్ లకు, టూ వీలర్ రైడర్స్ కు ట్రాఫిక్ నియమాల గురించి అవగాహన కల్పించడం జరిగింది.





# కాంగ్రెస్ పార్టీలో బిఆర్ఎస్ నేతల చేరిక

**హనుమకొండ, జనవరి 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** హన్మకొండ క్యాంప్ ఆఫీస్ లో గ్రేటర్ వరంగల్ హన్మకొండ 59 వ డివిజన్ కు చెందిన బిఆర్ఎస్ పార్టీ కి చెందిన యూత్ నాయకులు జిల్లా మీడియా ఐటి సెల్ చైర్మన్ కేతిడి దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు.ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ చేరుతున్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల ప్రకలారం ఆరు గ్యారంటీలను ప్రభుత్వం అమలు చేస్తోందని , ఇది చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు లేని పోనీ కుంతీ సాకులు చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. బిఆర్ఎస్ , బిజేపి పార్టీల నాయకులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఓర్వలేక ఆరోపణలు చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ చేరిన వారిలో 59 వ డివిజన్ యూత్ ప్రెసిడెంట్ మహమ్మద్ వసీం, ఖాలిద్, హుసేన్, యాదగిరి రాజు తదితరులు ఉన్నారు. మహమ్మద్ అంకుష్ కౌటిల్ రెడ్డి, రాప్రసేడ్, నల్ల సత్యనారాయణ, పల్లకొండ సతీష్, కోన శ్రీకర్ పాల్గొన్నారు.

# వరంగల్ మహా నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు





**హనుమకొండ, జనవరి 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ హల్ లో మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర అటవీ, దేవాదాయ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎంపి కడియం కావ్య, ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. తొలుత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ కి సంతాపం తెలిపారు. అనంతరం సర్వసభ సమావేశంలో మేయర్ ప్రవేశపెట్టిన పలు బిల్లులకు ఆమోదం తెలిపారు. తదనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 13 డివిజన్ల పరిధిలో లోని విలీన గ్రామాలలో సీసీ రోడ్లు ,డ్రైనేజీల కోసం నిధులు కేటాయించాలన్నారు. మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే, కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

## - లంబాడీల ఐక్యవేదిక

**బయ్యారం,జనవరి 29(పిసిడబ్ల్యూ న్యూస్):** మండల కేంద్రంలో లంబాడి కుల సంఘాల ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ మహారాజ్ ఫిబ్రవరి 15వ తేదిన 286వ, జయంతి వేడుకలకు జరుపుకోవాలని సేవాలాల్ సేన లంబాడీల ఐక్యవేదిక , ఎల్.హెచ్.పి.ఎస్,నంగారాభేరి కుల సంఘాల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఫిబ్రవరి 15న సెలవు దినంగా ప్రకటించాలని,గతంలో అధికారికంగా ఎలా జరిపేదో ఈనాడు కూడా అలానే అధికారికంగా జయంతి వేడుకలు జరపాలని,నిధులు ప్రకటించాలని సి.యం రేవంత్ రెడ్డిని లంబాడి సంఘాల ఐక్య వేదిక కోరింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ధరావత్ నాగు నాయక్, రాజేష్,జగన్,శ్రీను,వీరన్న, సునీల్,గోపాల్,రేవంత్, గోపాల్, ప్రసాద్, వెంకటేష్, కోటేష్,తదితరులు పాల్గొన్నారు.



# కాజీపేటలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగకు పాలాభిషేకం

## - ఫిబ్రవరి 7న జరిగే లక్ష డప్పులు, వేల గొంతుకలు మహాజన సభను విజయవంతం చేయాలని పిలుపు



**హనుమకొండ, జనవరి 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాజీపేట చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రేణిగుంట్ల మహేష్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నేతలు, నాయకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగకి పాలాభిషేకం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ ముఖ్య అతిధులు గా ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు బండారు సురేంద్ర మాదిగ పాల్గొని మాదిగ జాతికి అత్యున్నతనం మైన పద్మశ్రీ అవార్డు మందకృష్ణ మాదిగకు దక్కడం ఆనందాయకమని, ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగకి శుభాకాంక్షలు తెలియజేశారు. 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో ఎన్నో సామాజిక రుగ్మతలపై పోరాటాలు చేసినందుకు గుర్తించి ఈ అవార్డు ఇచ్చినందుకు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అన్నారు. అదే విధంగా ఫిబ్రవరి 7న లక్షలాది డప్పులు వేలాది గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మొట్టమొదట సుప్రీంకోర్టు తీర్పును అమలు పరుస్తానని చెప్పిన ముఖ్యమంత్రి ఫిబ్రవరి 7 లోపే తెలంగాణ రాష్ట్ర%శీ% లో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని లేని పక్షంలో హైదరాబాద్ నగరం లక్షలాది డబ్బులతో వేలాది గొంతుకలతో మాదిగ దండోరా వేస్తామని మాట్లాడడం జరిగింది గౌరవ అతిథి కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా అధికార ప్రతినిధి షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి జాతీయ కార్యదర్శి పసునూరి మనోహర్ మాదిగ మాట్లాడుతూ.. మందకృష్ణ మాదిగ సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తూ ఎస్సీ వర్గీకరణ జరుగుతే మాదిగ జాతికి సామాజిక రాజకీయ ఆర్థిక విద్య ఉద్యోగ రంగాలలో మాదిగల స్థానానికి ఎదుగుతారని పిలుపునిచ్చినారు.. మరొక కాంటెస్ట్ కార్పొరేటర్ సందెల విజయ మాదిగ మాట్లాడుతూ.. మాదిగలకు రాజకీయ భవిష్యత్తు అత్యున్న స్థానంలో ఉంటామని సమాజంలో అరుదైన గౌరవం దక్కుతుందని మాట్లాడినారు ఈ కార్యక్రమంలో పిల్లి కృష్ణ ఫర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, ఎమ్మార్పీఎస్ కాజీపేట మండల నాయకులు రాజార క్రాంతి మాదిగ, మాతంగి కిరణ్ మాదిగ, మాచర్ల శేఖర్, సిరిపాక కుమారస్వామి మాదిగ, కాంగ్రెస్ నాయకులు కాంపల్లి లక్ష్మణ్, కాలేశ్వరం వంశీ, పొలిమేర గోపి, పొడిశెట్టి జార్జ్, బట్టు సమోదర్, బీర్రు ఏకాంబరం, అరుంధతి, మాదిగ కుల సంఘం కన్వీనర్ బొడ్డు దేవయ్య, కో-కన్వీనర్ రామగిరి శ్రీనివాస్, ఆర్గనైజర్ తిరుపతి, నందిపాక శంకర్, జన్ను పృథ్వి, జేరిపోతుల బాబు, పాల్గొన్నారు.

# భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఐఏఎస్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ,ఆర్, బి వికాస్ రాజ్





**హనుమకొండ, జనవరి 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని బుధవారం వికాస్ రాజ్, ఐఏఎస్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ,ఆర్, బి సందర్శించి, భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆయన వెంట వరంగల్ జిల్లా కలెక్టర్ శ సత్య శారదా దేవి, ఆర్, బి సీఈ, ఎస్ఈ తదితరులున్నారు. ముందుగా ఆలయానికి విచ్చేసిన ప్రముఖులకు ఆలయ ఈవో శేషు భారతి, ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా వల్లభ గణపతిని దర్శించుకున్న అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజ అనంతరం ప్రముఖులకు అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేష వస్త్రాలు బహూకరించి ప్రసాదములు అందజేశారు. అనంతరం దేవాదాయ ధర్మాదాయ శాఖ స్థపతి వల్లినాయగం, అసిస్టెంట్ స్థపతి గణేష్ దేవస్థానమునకు విచ్చేసి దేవస్థానము నాలుగు వైపులా నిర్మించనున్న రాజగోపురాల ప్లాన్లు ఎస్టిమేట్లు పరిశీలించి కొలతలు తీసుకోవడం జరిగింది.

# స్మార్ట్ సిటీ పేరు మీద దోపిడీ చేసిన ఘనుడు సునీల్ రావు

## ● మాజీ కార్పొరేటర్ మెండి చంద్రశేఖర్...



**కరీంనగర్ టౌన్, జనవరి 29(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పట్టణంలోని తారక హెూటల్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో 44వ డివిజన్ మాజీ కార్పరేటర్ మెండి చంద్రశేఖర్ మాజీ మేయర్ సునీల్ రావు పై మండిపడ్డారు, సునీల్ రావు ఆస్తులపై విచారణ చేయాలని నగరంలో 7కోట్లతో బంగ్లా ఎలా కట్టాడో తెలుపాలన్నారు, రేకుర్తిలో 20గుంటల స్థలం, అమెరికాలో భవనం ఎక్కడి నుండి వచ్చినాయి తెలుపలన్నారు, సునీల్ రావు మేయర్ గా ఉన్నపుడు మున్సిపల్ టాక్స్ లాగ మేయర్ టాక్స్ ఉండేది కానీ మన దగ్గర మాత్రం ( ఎం టాక్స్) అంటే మేయర్ టాక్స్ పెట్టిండు. మొదట అతనికి టాక్స్ కట్టిన తర్వాతనే కార్యాలయంలో టాక్స్ కట్టాలి. మీద భూకబ్జా కేసులు ఉంటే మేము తీసుకోబోమని చెప్పిన బండి సంజయ్, మాజీ మేయర్ తన సొంత మనుషులను ఏర్పాటు చేసుకొని రోజు పొద్దున్నే నాలుగు దిక్కుల తిప్పుతాడు ఎక్కడ ఎవరు ఇల్లు. అపార్ట్మెంట్ కట్టుకుంటున్నారు తెలుసుకొని (ఎం టాక్స్) మేయర్ టాక్స్ వసూలు చేసుకుని వస్తారు. ఈరోజు స్మార్ట్ సిటీ లో అవినీతి జరిగిందంటూ మాజీ మేయర్ రే స్వయంగా వెళ్లి జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసిండు. ఐదు సంవత్సరాలు మేయర్ ఉన్నప్పుడు ఎందుకు ఫిర్యాదు చెయ్యలే? దొంగే దొంగ అన్న విధంగా ఉంది ఇతనీ తీరు. స్మార్ట్ సిటీ పేరు మీద స్మార్ట్ గా దోపిడీ చేసిన ఘనత సునీల్ రావుదే. ఎస్ బి హెచ్ కాలనీ నుండి వచ్చే పెద్ద డ్రైనేజీ నీళ్లు మా దగ్గరి నుండి బొమ్మకలుకు పోతవి, మా డివిజన్ డ్రైనేజ్ ని స్మార్ట్ సిటీలో ఎందుకు పెట్టలేదు మేము టాక్స్ లు కట్టడం లేదా? బి ఆర్ ఎస్ నుండి వచ్చే మాజీ కార్పొరేటర్ల అసలు అవినీతి కొండ కబ్జాదారుడైన సునీల్ రావుకు కండువా కప్పి పార్టీలో చేర్చుకుంటివి. నేను బి ఆర్ ఎస్ లో ఉన్నప్పుడు సునీల్ రావు పై ప్రెస్ మీట్ పెట్టి అవినీతి బయట పెడతా అంటే పార్టీ పరువు పోతది అని గంగుల కమలాకర్ నన్ను ఆపిండు, లేకపోతే ఈయన బండారం అప్పుడే బయట పెట్టేవాడిని. మాజీ మేయర్ సునీల్ రావు నిన్ను జైలుకు పంపడం మాత్రం ఖాయం. నీ కుంభకోణాలన్నీ బయటకు తీసినం. నీవు మేయర్ కాక ముందు నీ ఆస్తులు ఎంత ఈరోజు నీ ఆస్తులు ఎంత బయట పెట్టు, ఏడు కోట్ల రూపాయల విలువైన అద్దాలమేడ కట్టుకున్నది ప్రజల సొమ్ముతో కాదా ఇదేకాక నగర ప్రజల రక్తం తాగి అమెరికాలో కూడా ఇల్లు కట్టుకుంటివి. ఐదు సంవత్సరాల కాలంలో ఒక్క కార్పొరేటర్ కూడా ప్రజావాణి కి వెళ్లి ఫిర్యాదు చేయలేదు. ఇప్పుడు నీ మీద ఫిర్యాదులు చేయడానికి ప్రజావాణి ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూస్తున్నారన్నారు.ఈ విలేకరుల సమావేశంలో నాయకులు ఆరిఫ్, పడిశెట్టి భూమయ్య, ఉమాపతి, రోళ్ళ సతీష్, అమీర్, కుర్ర పోచయ్య, బొబ్బిలి విక్టర్, రూపు రెడ్డి శ్రీనివాసరెడ్డి తదిరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 7న జరిగే లక్ష డప్పులు, వేల గొంతుకల మహాజనసభను విజయవంతం చేయండి



**హనుమకొండ, జనవరి 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాదు లో ఫిబ్రవరి 7న జరిగే లక్ష డప్పులు, వేల గొంతుల మహాజనసభ కు, ప్రతి బహుజన నాయకుడు, కార్మికులు, కర్షకులు, నాయకులు డప్పు చప్పుళ్ల తో తరలిరావాలని అరుంధతియ మాదిగ కుల సంక్షేమ సంఘం కన్వీనర్ బొడ్డు దేవయ్య, షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సమితి జాతీయ కార్యదర్శి పసుల మనోహర్ పిలుపునిచ్చారు. బుధవారం కాజీపేట పట్టణ అరుంధతియ మాదిగ కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో లక్ష డప్పులు, వేల గొంతులు ఫిబ్రవరి 7 న జరిగే చలో హైదరాబాదు కార్యక్రమానికి మద్దతుగా 47 వ డివిజన్ డీజిల్ కాలనీ బాపూజీ నగర్ భవాని నగర్ బాలాజీ నగర్ కాలనీలలో ప్రచారం చేస్తూ డిజిల్ కాలనీ చౌరస్తా రిటైర్డ్ రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ స్థలంలో సమావేశం ఏర్పాటు చేసి పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఫిబ్రవరి 7 తారీఖున ప్రతి మాదిగ బిడ్డ సంకకు డప్పు వేసుకొని సమావేశానికి హాజరు కావలసినదిగా పిలుపునివ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో అరుంధతియ మాదిగ కుల సంక్షేమ సంఘం కన్వీనర్ బొడ్డు దేవయ్య అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి జాతీయ కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసునూరి మనోహర్ హాజరై మాట్లాడుతూ.. మందకృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటం మన జాతి కోసం 30 సంవత్సరాలు పోరాడి అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు ద్వారా మనకు హక్కులు సంపాదించి పెట్టినాడు ఆయన సంపాదించిన హక్కులను షెడ్యూల్డ్ కులాలలోని 59 కులాలు జనాభా ప్రాతిపదికన వారి వాటాలు పంచుకోవాలని, సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినది దానికి అనుగుణంగానే ఈ రాష్ట్ర ప్రభుత్వము అమలు చేయాలని డిమాండ్ చేసినారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ 47 వ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ సందెల విజయకుమార్ మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు తీర్పు వెలవడగానే మన ముఖ్యమంత్రి నిండు శాసనసభలో వర్గీకరణను అమలు చేస్తానని వాగ్దానం చేసినారు కానీ కొన్ని అనివార్య కారణాల వలన అమలు చేయలేకపోయినారు ఇప్పటికైనా ఫిబ్రవరి 7వ తారీకు లోపు తప్పకుండా చేస్తాడని నమ్మకము ఉన్నది మాదిగల మీద మన ముఖ్యమంత్రికి అమితమైన ప్రేమ ఆయన రాజకీయ జీవితానికి పునాది మాదిగలే అని చాలా సార్లు బహిరంగంగా తెలిపినాడు తప్పకుండా వర్గీకరణ చేస్తాడు ఆయనకు అన్ని విధాలుగా మాదిగ జాతి తోడు నీడగా ఉండాలని తెలిపినారు ఇంకా ఈ కార్యక్రమంలో అరుంధతియ మాదిగ కుల సంక్షేమ సంఘం కో కన్వీనర్ రామగిరి శ్రీనివాస్ మేకల మల్లికార్జున్ మాచర్ల శేఖర్ కొండ్ర తిరుపతి కాంపెల్లి లక్ష్మణ్ సిరిపాక కుమారస్వామి కాలేశ్వరం వంశీ నందిపాక శంకర్ పొడి శెట్టి జార్జి బిర్రు ఏకాంబరం పొలిమేర గోపి బట్టు సమోధర్ జన్ను పృధ్వి జేరిపోతుల బాబు మరియు అరుణోదయ కళామండలి సభ్యులు బొడ్డు కుమారస్వామి బి కే బృందం చే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం డివిజన్ మొత్తం అంబేద్కర్ జగ్జీవన్ రామ్ పద్మశ్రీ మందకృష్ణ పేరుతో పాటలు పాడుతూ జనాన్ని ఉత్తేజ పరచడం జరిగినది. ఏడవ తారీఖు ఫిబ్రవరి మాదిగ బిడ్డలందరూ హైదరాబాదుకు తరలిరావాలని మరో మారు పిలుపునిచ్చారు.

# వరంగల్ మహా నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశానికి హాజరైన ఎంపీ డా. కడియం కావ్య





**హనుమకొండ, జనవరి 29 (పిసిడబ్ల్యూ న్యూస్):**గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ కౌన్సిల్ హాల్లో మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన నిర్వహించిన వరంగల్ మహా నగర పాలక సంస్థ సర్వ సభ్య సమావేశానికి మంత్రి కొండా సురేఖ, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య గారు, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఎక్స్ ఆఫీషియో మెంబర్ గా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సమావేశంలో ప్రవేశ పెట్టిన ఎజెండా అంశాలను సభ ఆమోదం తెలుపుతూ తీర్మానం చేసింది. ఈ సమావేశంలో కార్పొరేటర్లు, కార్పొరేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష డప్పులు - వేల గొంతుల మహిళా డప్పు కళామండలి జిల్లా అధ్యక్షురాలు జ్యోతి కి ఘన సన్మానం

## ● మాజీ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్- స్వర్ణ దంపతులు...







**హుజూరాబాద్,జనవరి29(పీసీడబ్ల్యూ న్యూస్):** ఎస్సీ వర్గీకరణ సాధన కోసం మాదిగలను, మాదిగ ఉప కులాలను ఏకం చేయడం కోసం లక్ష డప్పులు వేల గొంతుల మహాకళా ప్రదర్శన చేపట్టిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ తలపెట్టిన కళా మండలి లో నూతనంగా ఎంపికైన కరీంనగర్ జిల్లా మహిళా డప్పు కళాకారుల జిల్లా అధ్యక్షురాలు నక్క జ్యోతి, జిల్లా ఉపాధ్యక్షురాలు డప్పు రాధలను మాజీ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ స్వర్ణ లు బుధవారం హుజురాబాద్ లోని తన నివాసానికి మర్యాద పూర్వకంగా ఆహ్వానించి శాలువతో సత్కరించి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బండ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధన కోసం గత 30 ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటం చేయడంతో సుప్రీంకోర్టు ఏడుగురి జడ్జీలతో కూడిన ధర్మాసనం వర్గీకరణ చేయడం ద్వారా ఎస్సీ 59 ఉప కులాలకు వారి వారి జనాభా నిష్పత్తి ప్రకారం న్యాయం జరుగుతుందని తీర్పు ఇవ్వడంతో సంపన్న మాలలైనటువంటి కొంతమంది స్వార్థపరులు ఆ తీర్పును అడ్డుకోవడానికి ప్రయత్నం చేయడంతో మందకృష్ణ మాదిగ లక్ష డప్పులు వేల గొంతుల మహా కళా ప్రదర్శన ఫిబ్రవరి 7న హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై నిరసన తెలుపుతూ మాదిగ మాదిగ ఉపకులాలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రపంచానికి తెలిసేలా చేస్తున్నారని అందులో భాగంగా పురుషుల డప్పు కళాకారులకు దీటుగా మహిళా డప్పు కళాకారుల కళా మండలి ఏర్పాటు చేయడం గర్వకారణంగా ఉందన్నారు.అదేవిధంగా హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రతి మాదిగ మాదిగ ఉపకులాల ప్రజలందరూ ఇండ్లకు తాళాలు వేసి కుటుంబ సభ్యులందరూ ఆ మహా కళా ప్రదర్శన వేలాదిగా కార్యక్రమంలో భాగస్వాములు అవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళామండలి జిల్లా అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు) జిల్లా ఉపాధ్యక్షులు అంబాల శ్రీరామ్, హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షురాలు ఆకినపల్లి శిరీష తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి మండల కేంద్రంలో భూభారతి రైతుల అవగాహన సదస్సు

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డితో పాటు పాల్గొన్న పలువురు ప్రముఖులు



**తొర్రూర్ ప్రతినిధి, జనవరి 29(పీసీడబ్ల్యూ న్యూస్):** పాలకుర్తి మండల కేంద్రంలో బుధవారం భూభారతి పై రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. లిఫ్స్ సంస్థ ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజకవర్గంలో నిర్వహించిన భూ భారతి చట్టం మరియు ఇతర భూ చట్టాలపై అవగాహన సదస్సులో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సదస్సులో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి , రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి , ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్, భూ భారతి చట్టం రూపకర్త భూమి సునీల్ , మరియు నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. సదస్సులో ప్రతినిధులు విరివిగా ప్రసంగించారు. శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి భూ భారతి చట్టం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి రైతుల హక్కులు మరియు భూ చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ భూ సంస్కరణలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. భూమి సునీల్ భూ భారతి చట్టం యొక్క ముఖ్యాంశాలను వివరించారు. నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి రైతుల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వ చర్యలను వివరించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే ప్రసంగిస్తూ రైతులకు భూ భారతి చట్టం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ చట్టం ద్వారా భూ రికార్డుల నిర్వహణ సులభతరం అవుతుందని, భూ హక్కుల పరిరక్షణకు ఇది ఎంతగానో సహాయపడుతుందని తెలిపారు. రైతులు తమ భూములపై పూర్తి హక్కులను పొందేందుకు ఈ చట్టం ఉపయోగపడుతుందని వివరించారు. రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి మాట్లాడుతూ రైతుల హక్కులు మరియు భూ చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. రైతులు తమ భూములపై పూర్తి హక్కులను తెలుసుకోవడం ద్వారా భూ సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనగలరని తెలిపారు. భూ భారతి చట్టం రైతులకు న్యాయ పరంగా ఎంతగానో సహాయపడుతుందని వివరించారు. భూ భారతి చట్టం రూపకర్త భూమి సునీల్ మాట్లాడుతూ భూ భారతి చట్టం యొక్క ముఖ్యాంశాలను వివరించారు. ఈ చట్టం ద్వారా భూ రికార్డుల నిర్వహణ, భూ హక్కుల పరిరక్షణ, భూ వివాదాల పరిష్కారం వంటి అంశాలు ఎలా సులభతరం అవుతాయో వివరించారు. రైతులు ఈ చట్టం ద్వారా పొందగల ప్రయోజనాలను వివరించారు. ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ గారు మాట్లాడుతూ భూ సంస్కరణలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. రైతుల హక్కులను పరిరక్షించడానికి భూ చట్టాలలో మార్పులు చేయాల్సిన అవసరాన్ని వివరించారు. భూ భారతి చట్టం ఈ మార్పులకు దోహదం చేస్తుందని తెలిపారు. నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతుల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. భూ భారతి చట్టం అమలులో ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతులు తమ భూములపై పూర్తి హక్కులను పొందేందుకు ఈ చట్టం ఎంతగానో సహాయపడుతుందని తెలిపారు. జనగామ జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ కుమార్ సింగ్, ఆర్డీవో లు, ఎమార్వోలు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, సీనియర్ నాయకులు, రైతు సోదరులు, యువ నాయకులు, యువ రైతులు, మహిళ రైతులు, పాల్గొన్నారు.

# పెంకు కార్మికుల వేతనాలను పెంచాలి

- తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఆరెల్లి కృష్ణ

**బయ్యారం,జనవరి 29 (పీసీడబ్ల్యూ న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం మహబూబాబాద్ జిల్లాలలో పెంకు ఫ్యాక్టరీలలో పనిచేస్తున్న కార్మికుల గత సంవత్సరం వేతన ఒప్పందం డిసెంబర్ 31 తో ముగిసింది. మరల 2025 సంవత్సరం వేతన ఒప్పందం జరగాల్సి ఉంది. ఈ వేతన ఒప్పందం కై డిసెంబర్ 13న యూనియన్ తరపున పెంకు పరిశ్రమ యజమానులకు డిమాండ్ నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ డిమాండ్ నోటీస్ ఆధారంగా యజమానులు అరా,కోరా చర్చలకు వచ్చి వేతన ఒప్పందం కై సరైన రీతిలో స్పందించ నందున పెంకు కార్మికుల మెరుగైన వేతన ఒప్పందం కై ఈ రోజు బయ్యారంలో యజమానుల మొండి వైఖరిని నిరసిస్తూ పెంకు కార్మికులు ప్రదర్శన జరిపి తాసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఆరెళ్ళి కృష్ణ మాట్లాడుతూ.... నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగి సామాన్యులకు అందుబాటులో లేకుండా ఉన్నటువంటి పరిస్థితిలో వరల్డ్ లేబర్ ఆర్గనేషన్ కార్మికుల నెలసరి జీతాల విషయంలో కనీస వేతనాలు 26,000 రూపాయలు ఉండాలని చెప్పడం జరిగింది. దాన్ని దృష్టిలో పెట్టుకొని యజమానులు వేతనాల పెంపుకై ముందుకు రావాలని, ఫ్యాక్టరీ యాక్ట్ ప్రకారం కార్మికులకు సదుపాయాలు కల్పించాలని, వైద్య సదుపాయాలు కల్పించాలని, చట్ట ప్రకారం సెలవులు అమలు చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ కార్మికులందరికీ సౌకర్యాలు అమలు చేయాలని, భవన నిర్మాణ కార్మికులకు వర్తించే సౌకర్యాలు అన్ని అమలు చేయాలని వారు కోరారు. ఇప్పటికైనా పెంకు పరిశ్రమ యజమాన్యం వెంటనే స్పందించి వేతన ఒప్పందంపై ముందుకు రావాలని కోరారు. లేనియెడల సమ్మె చేయాల్సి వస్తుందని దీనికి బాధ్యులు యజమానులే వహించ వలసి వస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు బి రామ్ సింగ్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్కే మదార్, నాయకులు మూతి రాంబాబు, ఎస్ దుర్గాప్రసాద్, ఎస్ రాంబాబు, భుక్య లింగయ్య, శ్రీరాములు, స్వరూప, వెంకట్ రామ్, బుగ్గ రవి, శివ, శంకర్, దుర్గా, ఆదినారాయణ, లింగయ్య, కొమరయ్య, లక్ష్మీనారాయణ, సత్తిబాబు, సత్యవతి, సంక్రు, సారయ్య, తదితరులు పాల్గొన్నారు.



# పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపు
- బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి



**ములుగు జిల్లా, జనవరి 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** తాడ్వాయి మండలంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పలు గ్రామాలలో ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయిందని ములుగు మాజీ జడ్పీ చైర్ పర్సన్ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీమతి బడే నాగజ్యోతి అన్నారు బుధవారం రోజున తాడ్వాయి మండలం కొత్తూరు గ్రామంలో ఊరట్టం ఎంపీటీసీ పరిధిలో స్థానిక మండలంలోని పార్టీ గ్రామ శాఖలు సీనియర్ నాయకులతో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో రానున్న స్థానిక సంస్థలు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఎంపీటీసీ పరిధి సమన్వయ కమిటీని ఊరట్టం మేడారం కల్వపల్లి గ్రామ పంచాయతీ సమన్వయ కమిటీలను ఎన్నిక చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని ఆమె పిలుపునిచ్చారు కార్యకర్తలు అందరూ సమన్వయంతో ముందుకు పోవాలని రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే ధ్యేయంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని అన్నారు ఈ సమన్వయ కమిటీలలో బాగంగా ఊరట్టం ఎంపీటీసీ కమిటీ వూరత్తం గ్రామ పంచాయతీ కమిటీ మేడారం కల్వపల్లి కమిటీ లను ప్రకటించారు ఈ కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ సభ్యులు రామసహాయం శ్రీనివాస్ రెడ్డి జాజ చంద్రం గోపన బోయిన కొమురయ్య జీడి బాబు మాజీ సర్పంచులు చిడం బాబురావు గొంది శ్రీధర్ గ్రామ కమిటీ అధ్యక్షులు గజ్జల మహేష్ గజ్జల సమ్మయ్య పీరీల నరేష్ సీనియర్ నాయకులు భుశబోయిన శంకరయ్య పుర్రి సరూప ఇరుప విజయ సతీష్ పోషాలు అశోక్ రెడ్డి బద్రమ్మ గొరిగా శ్రీను గొరిగ రవి నల్లముక్క శ్రీను తదితరులు పాల్గొన్నారుఏర్పాటుచేసిన కమిటీలు (ఊరట్టం ఎంపిటిసి పరిధి కమిటీ) భూష బోయిన శంకర్ కల్వచర్ల సంపత్ బడే సతీష్ పురుషోత్తం శ్రీను సఘులం లక్ష్మయ్య సోలం వెంకన్న దేవులపల్లి వెంకన్న చెర్ప చంద్రశేఖర్ ఆలం శోభారాణి ఎనగందుల బాపిరెడ్డి బొగ్గుట్ల సారయ్య (కాల్వపల్లి గ్రామపంచాయతీ కమిటీ) నల్లముక్క రవి గొరిగె శీను యాలం మురళి కొప్పుల బాబురావు మందపల్లి చుక్కారావు పురుషోత్తం ధర్మయ్య భూష బోయిన రాజు గోపన బోయిన మహేందర్ గోపన పోయిన ఉషాలు సందీప్ వాసం రవి ఆలం ఎల్లారయ్యా (మేడారం గ్రామపంచాయతీ కమిటీ) సిద్ధబోయిన నర్సింగారావు చిడం బాబురావు ఆలం సుబ్బారావు ఆలం కృష్ణర్జున్ చిర్ర సంజీవరెడ్డి ఎన్నం సువర్ణ గజ్జల సమ్మయ్య ఆలకుంట కృష్ణ (ఊరట్టం గ్రామపంచాయతీ కమిటీ) గొంది రమేష్ కోరం సమ్మక్క నీలం రాములు దేవులపల్లి భద్రమ్మ చల్లగుండ అశోక్ రెడ్డి బుగ్గారపు రాజమ్మ సోళం మధు

# లక్ష డప్పులు వేల గొంతులు ప్రదర్శనను విజయవంతం చేయాలి

- ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు నేరెళ్ల ఓదెలు మాదిగ



**చిట్యాల, జనవరి 29(పిసిడబ్ల్యూ న్యూస్):** ఎస్సీ వర్గీకరణ అమలు కోసం ఫిబ్రవరి 7 న హైదరాబాద్ లో వేల గొంతులు - లక్షల డప్పుల కార్యక్రమం నిర్వహిస్తున్న నేపథ్యంలో జూకల్ గ్రామ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మహిళ ముఖ్య కార్యకర్తల సమావేశానికి అధ్యక్షత వహించిన చిట్యాల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దొడ్డ శంకర్ మాదిగ ఆధ్వర్యంలో ఈముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైన ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి జిల్లా సీనియర్ నాయకులు నేరెల్లు ఓదెలు మాది గా హాజరై మాట్లాడుతూ అన్ని రాష్ట్రాల సమాజం ఎస్సీ వర్గీకరణకు తమ మద్దతు తెలిపింది. అని అన్నారుహైదరాబాద్ లో ఫిబ్రవరి 7 లక్ష డప్పులు వేల గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి జూకల్ గ్రామ ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్ పి మహిళ కమిటీలు వేయడం జరిగింది జూకల్ ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులుగా ములుగురి ఐలయ్యఉపాధ్యక్షులుగా. గుర్రం భద్రయ్య. ములుగు రాజుప్రధాన కార్యదర్శిగా. కొమ్ము గోపాలకృష్ణసంయుక్త కార్యదర్శిగా. ములుగురి సదానం దంకార్యదర్శిగా. మూలుగురి రాజుకోశాధికారి. మేకల రామస్వామిప్రచార కార్యదర్శిగా. ములుగురి మొగిలిముఖ్య సలహాదారులు. మాదాసు సామి దాస్. ఆసం పెల్లి సదానందం. గోవిందుల బాబు. ఎమ్మెస్పీ గ్రామ కమిటీ అధ్యక్షులుగా. కొమ్ము రవిఉపాధ్యక్షులు. ములుగురి శివకుమార్. మేకల ఐలయ్య ప్రధాన కార్యదర్శి. మూలుగురు భద్రయ్య.సంయుక్త కార్యదర్శి. బండారి భద్రయ్యప్రచార కార్యదర్శి. కొమ్ము సతీష్. మంగళపల్లి శ్రీనివాస్ముఖ్య సలహాదారులు. మేకల సదానందం. మూలుగురి కుమారు. రవిమహిళ కార్యకర్తలు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు ఎమ్మెస్పీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# త్రాగు నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

**బయ్యారం,జనవరి 29(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలంలో గంధంపల్లి, కొత్తపేట గ్రామ ప్రజలు మంచినీటి కోసం గత కొన్ని సంవత్సరాలుగా నీటి కొరతతో బాధపడుతున్న క్రమంలో గంధంపల్లి,కొత్తపేట పర్యటనకు ఎమ్మెల్యే కోరం కనకయ్య వచ్చిన సందర్భం లో ఆపార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు మంచి నీళ్ల ఇబ్బంది గురించి చెప్పగా వెంటనే స్పందించి పైపు లైన్ ను పూర్తి చేసి ఎమ్మెల్యే కోరం కనకయ్య త్రాగు నీటినీ విడుదల చేసారు. ఈసందర్భంగా గ్రామ ప్రజల త్రాగునీటి సమస్య తిరి నట్లయిందని గ్రామ ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కడియాల వెంకటరామయ్య, కారుబోతుల రామ్మూర్తి, బొమ్మగంటి రాంబాబు, రవి, గట్టు శీను,అన్నపూర్ణ,చల్ల సురేష్,బోడా సాయి,సత్యం, దేశిని రాంబాబు,అశోక్ రెడ్డి, భూక్య శీను,సంతోష్, యాకూబ్,నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# ఎన్.ఎఫ్.ఎచ్.సి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



**బయ్యారం,జనవరి 29(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలంలో కొత్తగూడెం పంచాయతీ పరిధి మండల ప్రాథమికోన్నత పాఠశాల నందు బుధవారం నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్ మిషన్ మోహన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పుస్తకాలను సీఐ రవి కుమార్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఐ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని సూచించారు. ఫౌండేషన్ సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్, ఉపాధ్యాయులు చిరంజీవి,ఎస్సై తిరుపతి, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేవీ సైనికునికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**హనుమకొండ, జనవరి 29 (పీసీడబ్ల్యూ న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 66వ డివిజన్ పరిధి లోని హసన్పర్తి గ్రామానికి చెందిన ఆకుల వంశీకృష్ణ (ఇండియన్ కోస్ట్ గార్డ్ ) నేవీ సైనికుడిగా పనిచేస్తూ గుజరాత్ రాష్ట్రంలో రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా..., ఈ విషయం తెలుసుకొని, బుధవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు వారి నివాసానికి వెళ్లి వంశీకృష్ణ భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట 66వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, నేవీ అధికారులు వారి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# సహస్ర లింగాల దేవాలయంలో వైభవంగా మౌని అమావాస్య వేడుకలు



**జగిత్యాల, జనవరి 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల పట్టణ సమీపంలోని, ధర్మపురి రోడ్డులో ఈ ప్రాంతంలో ఎక్కడ లేని విధంగా వెయ్యి లింగాలతో నిర్మాణమైన సహస్ర లింగాల దేవాలయంలో అంగరంగ వైభవంగా మౌని అమావాస్య వేడుకలు జరిగాయి. అందులో భాగంగా వెయ్యి మంది మాతలు వెయ్యి లింగాలకు అభిషేకాలు జరిపారు. ఉదయం 8 గంటల నుంచి చుట్టుపక్కల ప్రాంతాల దారులన్నీ స హస్ర లింగాల దేవాలయం వైపే నడిచాయి. అభిషేకాల అనంతరం, రెండు వేల మందికి భోజనాలు ఏర్పాటు చేశారు. ఈనాటి కార్యక్రమంలో నిర్వాహకులు ఊటూరి అశోక్ బాబు, రమాదేవి దంపతులు. అనంతుల లవ కుమార్, రజిని దంపతులు, ఆలయ ఫౌండర్ చైర్మన్ నల మాసు గంగాధర్, ఆలయ ట్రస్ట్ సభ్యులు, మరియు సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, భక్తులు మాతలు పాల్గొన్నారు.

# ప్రైవేట్ కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ కళాశాల అవస్థాపన సౌకర్యాలు

**జగిత్యాల, జనవరి 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** శ్రీ కాసుగంటి నారాయణరావు ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అధ్యాపక బృందం జగిత్యాల లోని స్థానిక వాణి జూనియర్ కళాశాల లో మా డిగ్రీ కాలేజీ దర్శించండి మరియు చేరండి అనే నినాదానంతో విద్యార్థులకు కళాశాలలో ఉన్న వసతులు మరియు ఫ్యాకల్టీ గురించి వివరించారు. ప్రతి విభాగం టాపర్ కు ప్రతి ఏటా 50,000 నగదు అవార్డు కాసుగంటి ట్రస్ట్ వారు వితరణ చేయనున్నారు. లెఫ్టినెంట్ పి. రాజు జువాలజీ విభాగం, డా.సాయి మధుకర్ రసాయన శాస్త్ర విభాగం, కొక్కుల సురేందర్ లైబ్రేరియన్, కందుకూరు శ్రీనివాస్ ఎకనామిక్స్ విభాగం, పి శ్రీనివాస్ చరిత్ర విభాగం వారు పాల్గొన్నారు.



# కరీంనగర్ మాజీ మేయర్ సునీల్ రావు, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆస్తులపై విచారణ చేయాలి..

**• నిన్నటి వరకు నగర మేయర్‌గా ఉన్నటువంటి సునీల్ రావు, బిఆర్ఎస్ నేత కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఒకరిపై ఒకరు అవినీతి ఆరోపణలపై తీవ్రంగా స్పందించిన కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు: మొహమ్మద్ తాజొద్దిన్**




**కరీంనగర్ టౌన్, జనవరి 29(పిసిడబ్ల్యూ న్యూస్):** నేడు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో పలువురు మైనారిటీ నేతలతో కలిసి ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో ఎండి తాజుద్దీన్ మాట్లాడుతూ..కోట్ల రూపాయల అవినీతికి పాల్పడిన మాజీ మేయర్ సునీల్ రావు ఈడి, సి.బి.ఐ దాడుల నుండి తప్పించుకోవడానికే బిజెపి తీర్థం పుచ్చుకున్నారని విమర్శించారు. అవినీతి నేతలను పార్టీలో చేర్చుకోవడం బిజెపికి అజెండాగా మారిందని ఎద్దేవా చేశారు. ప్రతిరోజు ముస్లిం ఎంఐఎం నేతలపై విషం కక్కే బిజెపి నేతలు నిన్న ఎంఐఎం నేతలతో సన్మానాలు ఎలా చేయించుకున్నారని ప్రశ్నించారు. మాజీ మేయర్ సునీల్ రావు, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఒకరిపై ఒకరు అవినీతి ఆరోపణలు చేసుకోవడం వల్ల వాస్తవాలు బయట పడ్డాయని అన్నారు, సునీల్ రావు అక్రమ ఆస్తులపై, నగరపాలక సంస్థ అవినీతిపై సిబిఐ విచారణ జరిపించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతామని మహమ్మద్ తాజుద్దీన్ పేర్కొన్నారు. ఎంతోమంది సీనియర్లు ఉండగా ఆనాడు సునీల్ రావుకు మేయర్గా అవకాశం ఇచ్చిన బిఆర్ఎస్ నేతలు నేడు చీమల పుట్టలోకి పాములు దూరి నట్లుగా సునీల్ రావు వ్యవహారం ఉందని మాట్లాడడం హాస్యాస్పదమని, గతంలో గ్రానైట్ కుంభకోణం, రాసలీలలు కేసులపై భయంతోనే ఎమ్మెల్యే గంగుల కమలాకర్ బండి సంజయ్ పై నోరు మెదపడం లేదని, స్మార్ట్ సిటీ కమిషన్లు, ఇసుక అక్రమ రవాణా, గ్రానైట్ వ్యాపారం, అపార్ట్మెంట్ల నిర్మాణంలో కమిషన్లు, సెటిల్మెంట్లు, చీకటి వ్యాపారాలతో ఎమ్మెల్యే గంగుల, మాజీ మేయర్ సునీల్ రావు కోట్లకు పడగెత్తారని వీరిద్దరి అక్రమ ఆస్తులపై సిబి, సి.ఐ.డి, డీజి, హెూం మంత్రికి ఫిర్యాదు చేస్తామని అన్నారు. బిఆర్ఎస్ 10 ఏళ్ల పాలనలో రాష్ట్ర ఖజానా ఖాళీ.. 5 లక్షల కోట్ల అప్పు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుదెల శ్రీధర్ బాబు రాష్ట్రాన్ని ఆర్థిక అభివృద్ధి వైపు పరుగులెత్తించడానికి పెట్టుబడుల కోసం విదేశీ పర్యటనలు చేపట్టి పెట్టుబడులు తీసుకొస్తుంటే, బిజెపి బిఆర్ఎస్ నేతలు అసత్యాలు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు, ఇప్పటికైనా కరీంనగర్ ప్రజలు కళ్ళు తెరిచి ఇలాంటి నాయకులకు బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ నుండి టిఆర్ఎస్ ఇప్పుడు బిజెపిలో చేరిన సునీల్ రావు నెక్ట్స తన పాత మిత్రుల ఎంఐఎం పార్టీలో చేరతారేమోనని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ మైనార్టీ నాయకులు నిహాల్ అహ్మద్, మాజీ ఎంపీటీసీ పాషా బాయ్, ఎండి చాంద్ పాషా, ఎండి సలీముద్దీన్, ఎండి కలీం, ఎం ఏ జమాల్, ఎస్ కె అజీమ్, ఎండి ఫెరోస్, ఆరీఫ్ ఖాన్, అబ్దుల్ కరీం, గౌస్, ఎండి ముజాహిద్, ఇక్రమ్, బహరుద్దీన్, ఎస్ డి జలీల్ అక్బర్ ఖురేషి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన బేడ బుడగ జంగం నాయకులు....




**రామడుగు జనవరి 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలంలో బేడ బుడగ జంగం (ఎస్సీ) కుల ధ్రువీకరణ పత్రాల విషయంలో స్థానిక ఎమ్మార్వో నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని బుధవారం రామడుగు మండలానికి చెందిన బెడ బుడగ జంగం యువకులు, కుల పెద్దలు మండలం నుండి పెద్ద ఎత్తున బయలుదేరి జిల్లా కలెక్టర్ ప్రమీల సత్పతిని కలిశారు.రామడుగు మండలంలో బేడ బుడగ జంగం కులానికి కుల సర్టిఫికెట్ల జారీ విషయంలో నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని,అలాగే తమ పిల్లలు గురుకులాల్లో విద్యను అభ్యసించడానికి కుల దృవీకరణ పత్రాలు తప్పనిసరిగా ఇవ్వాలని కోరినా కూడా కనీసం స్పందించడం లేదని తమ బాధను కలెక్టర్కు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్థానిక ఎమ్మార్వో తో మాట్లాడి కుల ధ్రువీకరణ పత్రాలు జారీ నిరంతర ప్రక్రియ చేస్తామని హామీ ఇచ్చినట్లు బేడ బుడగ జంగం నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగం జిల్లా నాయకులు,యూత్ కమిటీ అధ్యక్షులు పురాణం రమేష్,ప్రధాన కార్యదర్శి విభూది రమేష్,సంఘం పెద్దలు కళ్లెం గంగారం,గంగారం, సభ్యులు భూతం మల్లేష్, గోపాల్,సంపత్,తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## ఆనాటి వాటాదారులు ఈనాడు ఒక్క పార్టీ అయ్యారు...

- **అవినీతి, అక్రమాల్లో బీజేపి,బిఆరేస్ ఒక్కటే..**
- **వందల కోట్ల దోపిడీలో బండి సంజయ్ భాగస్వామ్యం ఎంత**
- **నిఖార్సైన పార్టీ కాంగ్రెస్సే ఒక్కటే**
- **సుడా చైర్మన్, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**కరీంనగర్,జనవరి29(పీసీడబ్ల్యూ న్యూస్):** బీజేపీ,టిఆర్ఎస్ పార్టీల అవినీ తి అక్రమాలు వాళ్ళే స్వయంగా బట్ట బయలు చేశారని ఆనాటి వాటా దారులు బండి సంజయ్ కుమార్,మాజీ మేయర్ సునీల్ రావు ఒక్కటై ఒక్క పార్టీ అయ్యారని సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.పదేళ్లు బిఆరేస్ బిజెపితో అంటగాగి రెండు పార్టీలు కలిసి దోపిడీకి పాల్పడ్డాయని తాము ఆనాడు చేసిన చేసిన ఆందోళనలు,విమర్శలు నేడు వాస్తవాలని వాళ్ళే ఒప్పుకుంటున్నారు నరేందర్ రెడ్డి అన్నారు.స్మార్ట్ సిటీ పనుల్లో భారీ అవినీతి అక్రమాలు జరిగాయని గతంలో సిటీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అనేకసార్లు కార్యక్రమాలు చేపట్టాం ఇందుకు మీడియానే సాక్ష్యం అని స్మార్ట్ సిటీ పనుల నాణ్యత పై అశాస్త్రీయ పనులపై చేసిన కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చూపించారు.మాజీ మేయర్ సునీల్ రావుతో కలసి దోపిడీకి పాల్పడ్డ ఆనాటి ఎంపీ,ప్రస్తుత కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ నేడు ఒకే పార్టీగా కలవడం ఇది ముందే ఊహించిందే అని ఎప్పటి నుండో వల్ల చీకటి ఒప్పందం లో భాగమే ఇది అని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఐలాండ్, పార్కుల అభివృద్ధి పనుల్లో భారీ దోపిడి..క్షేత్రస్థాయిలో శాస్త్రీయంగా స్మార్ట్ సిటీ అవినీతి అక్రమాలను ఎండగట్టిన సిటీ కాంగ్రెస్ ఎప్పుడో వీరి చీకటి ఒప్పందాలను బయట పెట్టిందని నరేందర్ రెడ్డి అన్నారు: డంపింగ్ యార్డ్ కు రూ. 16 కోట్ల కేటాయిం చుతే 16 గంటలు కూడా పని చేయలేదని ఆనాడు వాస్తవాలు మాట్లాడితే, టిఆర్ఎస్ కార్పోరేటర్లు సునీల్ రావుకు మద్దతుగా, తనపై విమర్శలు చేసింది వాస్తవం కాదా.. ఏది ఏమైనా నేడు స్మార్ట్ సిటీ పనుల్లో అవినీతి అక్రమాలు జరిగినట్లు ఒప్పుకున్న టిఆర్ఎస్ మాజీ కార్పొరేటర్లు..స్మార్ట్ పనుల అక్రమాలపై ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఒప్పుకోవడం చూస్తే అవినీతి అక్రమాల్లో బిజెపి బీఆర్ఎస్ ఒక్కటే అని స్పష్టమౌతుందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు నీతి నిజాయితీ తో పని చేసే పార్టీ కాంగ్రెస్ ఒక్కటే అని స్పష్టమౌతుందనీ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పూర్తి మెజారిటీ తో గెలువబోతుందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. గుండటి శ్రీనివాస్ రెడ్డి, మామిడి సత్యనారాయణ రెడ్డి, వాడ వెంకట్ రెడ్డి, శ్రవణ్ నాయక్,తమ్మడి ఎజ్రా,జీడీ రమేష్,కుర్ర పోచయా,దన్న సింగ్,అస్తపురం రమేష్,మహేష్,మెతుకు కాంతయ్యా,మేరాజ్, షహేన్షా,భారీ, బషీర్,ఖలీల్,జమీల్,అశ్రఫ్,ఇమ్రాన్,షబానామహమ్మద్,కవిత,మహాలక్ష్మి,పద్మ పాల్గొన్నారు.

## జీవ మత్తు వదలరా భవిత నీదేరా

**• ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల చేసిన సహా నిర్మాత ప్రముఖ వైద్యులు నరేష్ కుమార్**



**వరంగల్, 29(పి సి డబ్ల్యూ న్యూస్):** ఈ రోజు 29/1/2025 బుధవారం మాతృక మూవీస్ క్రియేషన్స్ పై నిర్మిస్తున్న జీవా మత్తు వదలరా భవిత నీదేరా అనే షార్ట్ ఫిలిం ఫస్ట్ లుక్ పోస్టర్ ను ఫిలిం సహా నిర్మాత , ప్రముఖ వైద్యులు నరేష్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైద్యులు ఎన్ నరేష్ కుమార్ మాట్లాడుతూనేటి యువత, ప్రజలకు డ్రగ్స్ , మత్తుపదార్థాల నిర్మలన పై అవగాహన అవసరమన్నారు. ఇటువంటి మంచి సందేశాత్మక చిత్రాలను ప్రజలు ఆదరించాలన్నారు. జీవ మత్తు వదలరా భవిత నీదేరా ఫిలిం సహా నిర్మాత డాక్టర్ ఎన్ నరేష్ కుమార్ సన్ షైన్ హాస్పిటల్ వరంగల్ వారు మాట్లాడుతూ విద్యార్థులు, యువత మత్తుకు బానిస కావద్దని మంచి సందేశాత్మక చిత్రాన్ని నిర్మిస్తున్నామని అన్ని వర్గాల ప్రజలు షార్ట్ ఫిలింను ఆదరించాలని అన్నారు. ముఖ్యంగా తెలంగాణలో పట్టణాల నుండి పల్లెలకు సైతం డ్రగ్ కల్చర్ అలవాటైందని దీనికి ముఖ్యంగా విద్యార్థులు, యువత బలవుతున్నారని బంగారు భవిష్యత్తును డ్రగ్స్ కు బానిసై జీవితం నాశనం చేసుకోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ఫిలిం డైరెక్టర్ లారా, మాతృక మూవీ క్రియేషన్స్ ఆర్గనైజర్,మాతృక టీవీ %వీణ% చార్వాక , మాతృక మూవీ కోర్డినేటర్ పెండ్యాల సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ నగరపాలక సంస్థలో విలీనమైన కొత్తపల్లి పురపాలక సంఘం...





ప్రెస్ నోట్

సం/-
కమీషనర్
నగరపాలక సంస్థ కరీంనగర్.

**కరీంనగర్ జిల్లా, జనవరి 29(పిసిడబ్ల్యూ న్యూస్):** పురపాలక సంఘం, కొత్తపల్లి పట్టణమును తేది. 29-01-2025 రోజున నగరపాలక సంస్థ, కరీంనగర్ లో విలీనం చేయడం జరిగినది. ఇందులో భాగంగా కరీంనగర్ నగరపాలక సంస్థ, కమీషనర్ ఆదేశాల ప్రకారం డిప్యూటి కమీషనర్ నగర పాలక సంస్థ కరీంనగర్ ఇంజనీరింగ్ విభాగం నుండి డిప్యూటి ఇంజనీయర్, టౌన్ ప్లానింగ్ విభాగం నుండి టి.పి.ఎస్, అకౌంట్స్ విభాగం నుండి అకౌంట్స్ ఆఫీసర్ లు పురపాలక సంఘం, కొత్తపల్లి యొక్క కార్యాలయ రికార్డులు పురపాలక సంఘం, కొత్తపల్లి కమీషనర్ నుండి స్వాధీనం చేసుకున్నారు, మరియు పురపాలక సంఘం కొత్తపల్లి నేమ్ బోర్డును వార్డు కార్యాలయం, నగర పాలక సంస్థ, కరీంనగర్ మార్చడం జరిగినది.

## నిర్లక్ష్యంగా, అజాగ్రత్తగా వాహనాలు నడపడం వల్లనే అధిక రోడ్డు ప్రమాదాలు

**• ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్‌రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ నిబంధనల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి**



**పెద్దపల్లి, జనవరి 29 (పీసీడబ్ల్యూ న్యూస్):-** రోడ్ భద్రత మాషోత్సవాల సందర్భంగా పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణ కేంద్రం లోని ఐటిఐ కళాశాల ఆవరణలో ఆటో డ్రైవర్లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది అనంతరం ఐటిఐ కళాశాల, బస్ స్టాండ్, కమాన్ చౌరస్తా నుండి, కలెక్టరేట్ అక్కడ నుండి %ూ% కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు బాధ్యతాయుతంగా వాహనాలు నడుపుతూ ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని సూచించారు. ఖాకీ చొక్కా విధిగా ధరించడంతో పాటు లైసెన్స్ కలిగి ఉండాలని, వాహనానికి ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనల పట్ల, సైనేజ్ ల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ముఖ్యంగా పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని ప్రమాదాలకు కారణం కావద్దని డ్రైవర్లకు సూచించారు. ఆటో డ్రైవర్లు ప్రయాణికులతో సత్ప్రవర్తనతో మెలుగాలని, ప్రమాదాల నివారణకు సహకరిస్తూ ప్రమాదరహిత ప్రాంతంగా తీర్చిదిద్దాలని సీఐ గారు కోరారు. ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కలిగి ఉండాలని, రోడ్ల మీద ఎక్కడ పడితే అక్కడ వాహనాలు నిలపవద్దని సూచించారు. ప్రయాణికులను ఆటోలో ఎక్కించుకునే సమయంలో, దింపే సమయంలో రోడ్డు పక్కన ఆపాలని, తద్వారా ప్రయాణికుల భద్రత లక్ష్యంగా మన్ననలు పొందాలని సూచించారు. ఎక్కడ పడితే అక్కడ ఆటోలు నిలపకుండా ఆటో స్టాండ్ లలో మాత్రమే నిలపాలని కోరారు. వాహనం నడిపే సమయంలో డ్రైవింగ్ పై శ్రద్ధ వహించాలని, అలా కాకుండా భారీ శబ్దాలతో కూడిన మైక్ సెట్లను అమర్చి ప్రయాణికులకు అసౌకర్యం కల్పించవద్దని కోరారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు సామజిక బాధ్యత గా క్షతగాత్రులను దగ్గర లో ఉన్న ఆస్పత్రికి తరిలిస్తే వారిని బతికించుకోవచ్చు అన్నారు. కార్యక్రమంలో పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, జిల్లా రవాణా అధికారి రంగా రావు, సిబ్బంది, ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు బొంకూరి నర్సయ్య, తహేర్, అజ్గర్, రెడ్డి మరియు డ్రైవర్లు పాల్గొన్నారు.



## రైతులందరూ కెపాసిటర్‌లు బిగించుకోవాలి..

**• మహబూబాబాద్ విద్యుత్ శాఖ డిఇ విజయ్**

**కురవి, జనవరి 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** విద్యుత్ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించే పోలం బాట కార్యక్రమంలో భాగంగా సీరోలు సెక్షన్ పరిధిలోని కురవి మండలం సూధనపల్లి గ్రామం లో పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మహబూబాబాద్ విద్యుత్ శాఖ డిఇ పి.విజయ్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులందరూ వ్యవసాయ మోటార్ లకు కెపాసిటర్ లు బిగించుకోవాలని కోరారు.కెపాసిటర్ లు బిగించడం వలన మోటార్లు కాలిపోకుండా ఉంటుందని తెలిపారు .ఇంకా ఎవరైనా రైతులు వ్యవసాయ బావులకు అక్రమ కరెంట్ వాడితే వెంటనే డిడి లు కట్టి సర్వీస్ తీసుకోవాలని లేని యెడల కేసులు అవుతాయని రైతులకు అవగాహన కల్పించారు..అదే విధంగా గృహాలకు ఎర్త్ కనెక్షన్ తప్పనిసరిగా ఉండాలని ఐయస్ఐ వైర్లను మాత్రమే వాడాలని రైతులకు డిఇ విజయ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎడిఇ రమేష్.సీరోలు విద్యుత్ ఎఇ సునీల్ కుమార్. లైన్ మెన్ వీరన్న సిబ్బంది పాల్గొన్నారు.



## మెడికల్ కార్డుల దరఖాస్తుకు గడువు పెంపు..

**రామగిరి:జనవరి 29(పిసిడబ్ల్యూ న్యూస్):** సింగరేణి సంస్థలో వివిధ కారణాలతో ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు వైద్య సేవలు పొందేందుకు ఏర్పాటు చేసినటువంటి కాంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్మెంట్ మెడికేర్ స్కీం క్రింద సభ్యత్వం పొందుటకు 2025 మార్చి,31 వ తేదీలోగా సంబంధిత గని లేదా విభాగంలో సంప్రదించి దరఖాస్తు అందజేయాల్సిందిగా రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు కోరారు.ఈ స్కీం క్రింద సభ్యత్వం కొరకు 60,000 రూపాయలు చెల్లించవలెనని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.



## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికు పాలాభిషేకం చేసిన దళితుల నాయకులు...



**హుజురాబాద్,జనవరి29(పీసీ డబ్ల్యూ న్యూస్):** గత ప్రభుత్వం టిఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టినటువంటి దళిత బంధు దళిత జీవితాల్లో వెలుగుని నింపాలని ఆనాడు కేసీఆర్ ప్రవేశపెట్టిన అటువంటి దళిత బందును సంవత్సర కాలం నుండి ఇప్పుడున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరకాలం నుండి ఆపడం జరిగింది హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చెరువుతో రెండుసార్లు అసెంబ్లీలో మాట్లాడిన మరియు ధర్నాలు రాస్తారోకోలు చేసి దళితుల వెన్నంటే ఉండి ప్రభుత్వం దిగి వచ్చే విధంగా చేసినటువంటి పాడి కౌశిక్ రెడ్డికి మా దళితుల పక్షాన ఆయనకు కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు రాచపల్లి అనిల్ రామ్, చంద్రమౌళి, రాచపల్లి రాకేష్, ప్రశాంత్, పాత రాజేష్, గుల్లి ప్రభాకర్, కొత్తూరు విజయ్, గణపతి, ఎర్ర రాజేష్, ప్రశాంత్, రాజు, పాల్గొన్నారు.

## ప్రమాదంపై సీసీ ఫుటేజ్‌ల విడుదల

**- సమాచారం ఇచ్చిన వారికి తగిన పారితోషకం**






**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, జనవరి 29(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా: ఈనెల 22న తేదీన రాత్రి ఖాసీంపేట గ్రామ శివారున గుర్తు తెలియని వాహనం గన్నేరువరం గ్రామస్తుడిని యాక్సిడెంట్ చేసి వెళ్లిన సంబంధిత వాహన సీసీ ఫుటేజ్ లను పోలీసులు మంగళవారం విడుదల చేశారు. అదీ బజాజ్ మోటర్ సైకిల్ పై ఇద్దరు వ్యక్తులు ఉన్నట్టుగా కనబడుతోంది. ఆక్సిడెంట్ జరిగిన స్థలంలో రోలేక్స్ అనే ఇంగ్లీష్ అక్షరాల్తో ఉన్నా బ్లాక్ కలర్ టోపీ, బ్లాక్ కలర్ అద్దాలు, బోల్ట్ ఈయర్ బర్డ్, పల్సర్ ఇండికేటర్ లైట్ లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. కావున ఈ ఆధారాలు, పైన చూపిన సీసీ ఫుటేజ్ ఫోటోల ద్వారా ప్రమాదానికి కారణమైన వ్యక్తిని గుర్తుంచి పోలీస్ కి సహకరించగలరనీ కోరారు. సమాచారం ఇచ్చిన వారికి తగిన పారితోషికం ఇవ్వడంతోపాటు అలాంటి వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. సంప్రదించాల్సిన ఫోన్ నంబర్స్: సబ్ ఇన్స్పక్టర్ ఆఫ్ పోలీసు గన్నేరువరం: 8712670771 సతీష్ 7702995881, పరుశరామ్ 9849848179

## అమోజాన్‌తో మిరప పంటకు అధిక దిగుబడులు

**- అమోజన్ సీడ్స్ వారి మిరపపంట శెర్ని సీడ్స్ రకం రైతు క్షేత్ర ప్రదర్శన**



**ఖానాపూర్ జనవరి 29,(పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపూర్‌లోని మంగళవారి పేట బోటిమిది తండా గ్రామంలో ఎస్ కె యాకుబ్ రైతు మిరప వ్యవసాయ క్షేత్రంలో అమెజాన్ రీజినల్ మేనేజర్ రవి శ్రీహరి, లక్ష్మీ సీట్స్ ప్రొప్రైటర్ ఆవుల కృష్ణ ఆధ్వర్యంలో రైతు ప్రదర్శన క్షేత్రం నిర్వహించారు. ఈ క్షేత్ర ప్రదర్శనకు చుట్టూ ప్రక్కల గ్రామాల నుండి సుమారు 200 మంది రైతులతో పాటు డిస్ట్రిబ్యూటర్ లక్ష్మి ఏజెన్సీస్ ,ఆవుల కృష్ణ ,కంపెనీ ప్రతి నిధి రవి శ్రీహరి మాట్లాడుతూ విత్తనాలు ప్రతికూల వాతావరణాన్ని అధికమించి ముడత తెల్లగుల్లను తట్టుకొని రోగ నిరోధకశక్తి కలిగి రంగు,కొమ్మ,ఎండని తట్టుకొని అధిక దిగబడులతో లాభాలనిచ్చే రకం అని తెలిపారు. ప్రత్యేకంగా మిరప పంటల తెగుల్లను తట్టుకునే జాగ్రత్తలు తెలిపారు.రైతులు దేవేందర్, బండి వెంకటనారాయణ, గుగులోతు సదన్ పాల్గొన్నారు



## పీ.డీ.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా శ్రీకాంత్, నాగరాజు ఎన్నిక



**ఖమ్మం, జనవరి 29 (పిసీడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ.డీ.ఎస్.యూ) తెలంగాణ రాష్ట్ర నూతన కార్యవర్గం నిన్న ఖమ్మం అంబేద్కర్ భవన్ లో జరిగిన పీ.డీ.ఎస్.యూ ఉభయ సంస్థల ఐక్యత సభలో 45 మందితో ఎన్నికయింది. సంస్థ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా ఎస్.వి.శ్రీకాంత్(సిద్దిపేట), రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పొడపంగి నాగరాజు(హైదరాబాద్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మహేష్ ,మధు, కిరణ్, శ్రీకాంత్ ,రాజేశ్వర్ ,సంతోష్, నవీన్, రాష్ట్ర సహాయ కార్యదర్శులుగా గౌతం, తిరుపతి, మస్తాన్, శ్రీనివాస్, ప్రణయ్, అజయ్, ప్రవీణ్ కోశాధికారిగా రాణా ప్రతాప్ ఎన్నికయ్యారు. 2013లో విడిపోయి రెండు తెలుగు రాష్ట్రాల్లో వేరువేరు విప్లవ స్రవంతులుగా విద్యారంగ సమస్యలపై ఉద్యమిస్తున్న పీ.డీ.ఎస్.యూ రాష్ట్ర కార్యవర్గాలు నిన్నటి ఐక్యత సభతో తిరిగి ఒక్కటయ్యాయి. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ జార్జిరెడ్డి జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ లాంటి ఎంతోమంది విప్లవ వీర కిశోరాల అమరత్వాలతో పీ.డీ.ఎస్.యూ బిగిపిడికిలి జెండా నేడు దేశవ్యాప్తంగా విస్తరిస్తుందని అన్నారు.నక్షల్బరి, శ్రీకాకుళం, తెలంగాణ రైతాంగ పోరాట వారసత్వ ఒరవడితో గత 50 సంవత్సరాలుగా ఎన్నో పౌర, ప్రజాస్వామిక, విద్యార్థి ఉద్యమాల్లో సమరశీల పోరాటాలు నిర్వహించిందనీ, సమానత్వ సమాజ స్థాపన కోసం నూతన ప్రజాస్వామిక విప్లవ ఆశయ సాధనకై పీ.డీ.ఎస్.యూ రాజీలేని పోరాటాలు చేస్తుందని తెలిపారు. దేశంలో బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిజం ముంచుకొస్తుందని దీనికి వ్యతిరేకంగా విద్యార్థి ఉద్యమాలను తీవ్రతరం చేస్తామన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను హరించేలా తీసుకొచ్చిన యూజీసీ ప్రతిపాదనలను మరియు నూతన జాతీయ విద్యా విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను ప్రారంభించి అన్ని ఉద్యోగ అవకాశాలలో ఏబిసిడి వర్గీకరణ అమలు చేయాలని, కార్పొరేట్ విద్యా సంస్థలలో జర్గుతున్న విద్యార్థుల ఆత్మహత్యలపై సమగ్ర విచారణ చేపట్టాలని, డిటెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని ,పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# ఖబర్దార్ రేవంత్ రెడ్డి

- రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే బుద్ధి చెబుతాం
- బండి సంజయ్ పై అనుచిత వ్యాఖ్యలను సహించం
- మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేశ్ హెచ్చరిక
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, జనవరి 29(పీసీడబ్ల్యూ న్యూస్):** కేంద్ర హోమ్ సహాయమంత్రి బండి సంజయ్ పై ముఖ్యమంత్రి చేసిన అనుచిత వ్యాఖ్యలను గన్నేరువరం మండల బీజేపీ అధ్యక్షుడు తిప్పర్తి నికేశ్ తీవ్రంగా ఖండించారు. బుధవారం బీజేపీ నేతలతో కలిసి మండల కేంద్రంలో ఆయన రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత గద్దర్ తన జీవితమంతా ప్రజలను రెచ్చగొట్టే పాటలను పాడారు అని అన్నారు.. మంది పిల్లలను రెచ్చగొట్టి అడవి బాట పట్టించిన ఆయన తనపిల్లలను మాత్రం అమెరికాలో చదివించారని నికేశ్ మండిపడ్డారు. దేశం కోసం ధర్మం కోసం నిరంతరం పనిచేసిన బీజేపీ కార్యకర్తలను హతమార్చిన గద్దర్ కు పద్మశ్రీ ఎలా ఇస్తారని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలు బండి సంజయ్ బొమ్మను దగ్ధం చేయడాన్ని నికేశ్ తీవ్రంగా ఖండించారు. బీజేపీ నాయకుల జోలికోతే ఖబర్దర్ అని ఆయన హెచ్చరించారు. బండి సంజయ్ పేరు వింటేనే కాంగ్రెస్ నేతలు ఉలిక్కిపడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నేతలకు దమ్ముంటే బండి సంజయ్ తో అభివృద్ధిలో పోటీ పడాలని, అభివృద్ధికి నిధులు తీసుకురావాలని సవాల్ విసిరారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నేతలు తమను విమర్శించడం మానుకొని అభివృద్ధిపై దృష్టి సారించాలని తిప్పర్తి నికేశ్ సూచించారు. ఈకార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మాజీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ విలాసాగర్ రామచంద్రం, ఆటికం రామచంద్రం, కాంతలా శ్రీనివాసరెడ్డి, బండి తిరుపతి, బీజేవైఎం జిల్లా స్వచ్ఛభారత్ కన్వీనర్ కూన మహేష్, నరసింహ, స్వామి, బొమ్మాడి సురేందర్రెడ్డి, అనుమండ్ల సతీష్, కుర్ర హరీష్,వినేయ్, కరుణాకర్, బోయిని హరీష్, శివ, అజేయ్, హరీష్, మహేందర్,సతీష్, కూన ప్రశాంత్, నవీన్, రాకేష్, అబిలాష్, సంతోష్, బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్నా డఫోడిల్స్ పాఠశాల అధినేత

- రోడ్డు ప్రమాదంలో గాయాలైన విద్యార్థుల తండ్రి కుటుంబానికి
- రూ.25 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేత
- హర్షం వ్యక్తం చేస్తున్నా పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు



**నర్సంపేట, జనవరి 29,(పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట కేంద్రంలోని డఫోడిల్స్ పాఠశాలలో చదువుతున్నఅయాన్, అర్మన్ విద్యార్థుల తండ్రి జావిద్ కుటుంబానికి ఆ పాఠశాల కరస్పాండెంట్ చింతల నరేందర్ రూ.25 వేలు ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఓ ప్రయివేట్ కళాశాలలో పని చేస్తున్న జావిద్ రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు అయ్యి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నాడు విషయం తెలుసుకున్న డఫోడిల్స్ పాఠశాల కరస్పాండెంట్ చింతల నరేందర్ మనస్సు చలించిపోయి ఆ కుటుంబానికి ఆర్థికంగా ఇరవై ఐదు వేల రూపాయలు అందించి బాసటగా నిలిచారు. ప్రైవేటు పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల వద్ద పీడించి ఫీజులను వసూలు చేస్తుంటారు కానీ డఫోడిల్స్ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల తండ్రి ఆపదలో ఉన్నాడని తెలిసి తనకు ఆర్థిక సాయం చేయడంతో ఆ పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమం లో పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్ ,ప్రధానోపాధ్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానోపాధ్యాయులు సి. హెచ్ రీటా,శశికల,హెచ్. ఆర్. డి విజయలక్ష్మి ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రవర్తన నియామవళిని పకడ్బందీగా అమలు చేయాలి: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి





**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, జనవరి 29(పీసీడబ్ల్యూ న్యూస్):** ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. ఎన్నికల నియమావళిపై జిల్లా అధికారులతో బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన తేదీ నుంచి ప్రక్రియ పూర్తయ్యేంత వరకు ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న రాజకీయ నాయకులకు సంబంధించిన ఫోటోలు, ప్రకటనలు, పోస్టర్లు, బ్యానర్లు వంటివి తొలగించాలని అన్నారు. బస్టాండ్, పబ్లిక్ పార్క్ వంటి ప్రజలు సందర్శించే చోట్లలో ఉన్న హోర్డింగులు, బ్యానర్లు, స్టిక్కర్లు తీసివేయాలని పేర్కొన్నారు. ఎన్నికల్లో ప్రజలను ప్రభావితం చేసేలా గోడలపై ఉన్న రాతలను చేరిపివేయాలని, ప్రజలను ప్రభావితం చేసే దేశ, రాష్ట్ర, స్థానిక రాజకీయ నాయకులకు సంబంధించిన విగ్రహాలను కవర్ చేయాలని ఆదేశించారు. జిల్లాలో బెల్ట్ షాపులు ఎక్కడ ఉన్నా మూసివేయాలని ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ భవనాలను రాజకీయ సమావేశాలకు ఉపయోగించరాదని, ప్రభుత్వ ఉద్యోగులు ఎటువంటి రాజకీయపరమైన సమావేశాల్లో పాల్గొనరాదని సూచించారు. సరైన పత్రాలు లేకుండా రూ.50 వేల కంటే ఎక్కువ నగదును తరలిస్తే సీజ్ చేయాలని అన్నారు.. అధికారులు ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నియమనిబంధనలు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. దేవాలయాలు, చర్చిలు, మసీదులు తదితర ప్రార్థన మందిరాలను ఎన్నికల ప్రచారానికి వినియోగించకూడదన్నారు. ప్రైవేట్ భవనాల యాజమానుల అనుమతి లేకుండా పోస్టర్లు అంటించడం, రాయడం చేయకూడదన్నారు. స్థానిక అధికారుల అనుమతులు లేకుండా పార్టీలు కానీ, అభ్యర్థి గాని బహిరంగ సమావేశాలు నిర్వహించరాదన్నారు. కొత్త పథకాల ప్రకటన, ప్రాజెక్టుల శంకుస్థాపన, కొత్త పనుల మంజూరు, ఆర్థిక గ్రాంట్లు ప్రకటించడం చేయరాదన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి, డిఆర్ఓ పవన్ కుమార్, ఆర్డీవో మహేశ్వర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సర్కార్ పై భగ్గుమన్న బిజెపి శ్రేణులు.. రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం...

- ఎన్నికలైన ఏడాది తర్వాత ప్రజల్ని ఇంకా మోసం చేస్తుంది...
- మండలానికి ఒక్క ఊరిలోనే పథకాలు అని ఎన్నికల మ్యానిఫెస్టోలో ఎందుకు పెట్టలే



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, జనవరి 29(పీసీడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ ఎన్నికల వాగ్దానాలు హామీలను అమలు చేయడంలో విఫలమైందని, నాలుగు గ్యారెంటీలను పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తామన్న కాంగ్రెస్ సర్కార్ వైఖరిపై బిజెపి శ్రేణులు భగ్గుమన్నారు. బుధవారం రోజున మండల కేంద్రంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వర చారి మాట్లాడుతూ వంద రోజుల్లోనే హామీలు అమలుచేస్తామని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కారు.. వన్ ఇయర్ తర్వాత వన్ విలేజ్ అనడం తెలంగాణ ప్రజలకు వెన్నుపోటు పొడవడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలానికి ఒక్క గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని ఆ గ్రామంలో 4 పథకాలను అమలు చేస్తాం' అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలపై ఈ సందర్భంగా ఆగ్రహం వ్యక్తంచేశారు. అన్నీ ఇస్తామని మభ్యపెట్టి ఏడాది తర్వాత ఒక్క గ్రామమే అని పేర్కొనటం సర్కార్ దిగజారుడుతనానికి నిదర్శనమని మండిపడ్డారు. ప్రతి మండలం, ప్రతి గ్రామంలోని ప్రతి ఇంటా అబద్ధపు హామీలు ఊదరగొట్టి, గద్దెనెక్కి నాన్చి నాన్చి ఇప్పుడు మండలానికి ఒక గ్రామంలోనే పథకాలను ప్రారంభించడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు.చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టు కింద ఒకే గ్రామంలో మాత్రమే పథకాలు ప్రారంభించి చేతులు దులుపుకోవాలని చూస్తుందని, ఇది ముమ్మాటికి ప్రజలను మోసం చెయ్యడమేనన్నారు .ప్రజలను వంచించిన కాంగ్రెస్‌ను ప్రజలు క్షమించరని, ఇప్పటికైనా బుద్ధి మార్చుకోకపోతే కాంగ్రెస్కు తగిన శాస్తి జరుగుతుందని హెచ్చరించారు.ఆరు గ్యారెంటీలు, 420 హామీల పేరుతో కాంగ్రెస్ చేసిన నయవంచనను తెలంగాణ ప్రజలు క్షమించబోరని స్పష్టంచేశారు. అన్ని గ్రామాల ప్రజలు కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలను గుర్తుపెట్టుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ చేతిలో మోసపోయిన ప్రతి గ్రామానికి, ప్రజలకు బిజెపి అండగా ఉంటుందని , కాంగ్రెస్ చేసిన ఈ దుర్మార్గానికి, మోసానికి అనేక రకాలుగా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని హెచ్చరించారు పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే మండలానికి ఒక ఊరు అనే మోసపూరిత విధానాన్ని పకనపెట్టి అన్ని గ్రామాల్లో స్యాచురేషన్ పద్ధతిలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులను ప్రజలు తరిమికొట్టే పరిస్థితులు వస్తాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర మండల సీనియర్ నాయకులు ఎడ్ల జోగి రెడ్డి మరియు చింతం శ్రీనివాస్ బోనాల మోహన్ ఎర్రోజు లక్ష్మణ్ వేల్పుల రవి గొట్టేముక్కుల తిరుపతి రెడ్డి గడ్డం అరుణ్ దురిశెట్టి రమేష్ పబ్బ తిరుపతి తమ్మన్నవేణి రాజు గడ్డం శ్రీనివాస్ రెడ్డి బుర్ర శ్రీనివాస్ అన్నాడి రమణారెడ్డి గొల్ల గణేష్ బూత్ అధ్యక్షులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## మంత్రి సీతక్కను కలసిన ప్రైవేట్ జూనియర్ కాలేజీ యాజమాన్యం

- ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల్లో సీసీ కెమెరాలను రద్దు చేయాలి



**హనుమకొండ, జనవరి 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ సెక్రటేరియట్ నందు వరంగల్ ప్రైవేట్ జూనియర్ కాలేజ్ యాజమాన్య ప్రతినిధులు పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను కలసి వినతి పత్రం అందజేశారు. ఫిబ్రవరి 3 నుండి జరిగే ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు సీసీ కెమెరాలు పర్యవేక్షణలో జరపాలని ఇంటర్ బోర్డు కొత్త నిబంధనలు పెట్టడం జరిగింది అని, దీని వలన ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు వ్రాసే విద్యార్థులు మానసిక ఆందోళనకు గురవుతారని అన్నారు. ఇంజనీరింగ్, మెడికల్, డిగ్రీ, పీజీ ప్రాక్టికల్లో సీసీ కెమెరాల నిబంధన లేదని, కేవలం ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలో సీసీ కెమెరాలు పెట్టడం ద్వారా విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని, కావున ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల్లో సీసీ కెమెరా నిబంధన ఎత్తివేయాలని మంత్రి సీతక్కకు ప్రైవేట్ జూనియర్ కాలేజీ యాజమాన్య ప్రతినిధులు బృందం వివరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ప్రైవేట్ జూనియర్ కాలేజి అసోసియేషన్ అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, సభ్యులు షైన్ కుమార్, వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, అశోక్ రెడ్డి, జక్కుల రాజు, జనగాం శివ, నరేందర్, ఐలి కర్ణాకర్, ధనుంజయ్, శ్రీకాంత్, మహేష్, కనకరాజు, బిక్షపతి, శ్రీరామ్ రెడ్డి, తిరుపతి రెడ్డి, ఇంద్రసేన రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో నిరుద్యోగాన్ని పెంచొద్దు!

**● రిటైర్డ్ ఉద్యోగుల న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు తప్పట్ల రామస్వామి**

**హనుమకొండ, జనవరి 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** రాష్ట్రంలో యువత రాత్రింబవళ్ళు కష్టపడి ఉద్యోగము సంపాదించి భార్య పిల్లలను తల్లి తండ్రులను పోషించి తల్లి తండ్రుల రుణం తీర్చుకోవాలని భావించడం సహజం పేద తల్లి తండ్రులు కూడా తమ పిల్లలు గొప్ప ఉద్యోగం సంపాదించి తమ వంశ కీర్తి ప్రతిష్టలు ఇనుమడింప చేస్తారని రాత్రింబవళ్ళు కష్టపడి కూలీ నాలి పనులు చేస్తూ కడుపు కట్టుకొని వచ్చిన డబ్బులతో తమ పిల్లలకు చదివిస్తున్న సంగతి అందరికీ తెలిసిందే . తెలంగాణ వస్తే తమ బతుకులు బాగుపడతాయి తమ పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని తెలంగాణ రాష్ట్ర సాధనకోసం ఎంతోమంది ఉద్యోగులు ఉపాధ్యాయులు యువకులు పోరాటం చేసి సాధించిన తెలంగాణ




లో ఉద్యోగాలు లేక యువత బతుకులు నిర్వీర్యం అయినాయి దానికి తోడు కే సి ఆర్ ఉద్యోగులకు రిటైర్డ్ మెంట్ కాలపరిమితి ని పెంచి మరి యువత జీవితాలు అగమ్య గోచరం గా మార్చారు ఇది భరించలేని యువత ఆత్మహత్యలే శరణ్యం గా దిక్కుతోచక ఉరికొయ్యలకు వేలాడారు పట్టాలు చేతపట్టుకొని తల్లి తండ్రులను పోషించడానికి ఆటోవాలాగా మారారు కే సి ఆర్ పై కోపం తో కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి పోరాటం చేసి ప్రభుత్వ మార్పిడి చేశారు ఇప్పుడు ప్రజలకు తుంటను ఎత్తేసి మొద్దును ఎత్తుకున్న చందంగా మారింది ఆటోవాళాలు జీవితాలు దుర్భర పరిస్థితుల్లో ఉన్నాయి కొత్త ఉద్యోగాల కొరకు పోటీ పడుచున్న వారికి ఉద్యోగ కాలారిమితి రేవంత్ రెడ్డి పెంచడం వలన నిరుద్యోగం పెరిగి పట్టాలు పుచ్చుకొని ఉద్యాగాల కొరకు వేచి చూస్తున్న వారి పరిస్థితి దుర్భరంగా మారే అవకాశాలు న్నాయి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉద్యోగ కాలపరిమితి పెంచకుండా చూడాలని న్యాయ వేదిక రిటైర్డ్ ఉద్యోగులు రాష్ట్ర అధ్యక్షులు తప్పట్ల రామ స్వామి ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో మురళి జ్ఞాన సాగర్ సంజీవ ప్రభాకర్ శేఖర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటీజేన్స్ డిమాండ్లను పరిష్కరించాలి: రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్



**జగిత్యాల, జనవరి 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సీనియర్ సిటీజేన్ల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ డిమాండ్ చేశారు.. తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కార్యాలయంలో సమావేశమైన అనంతరం రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు పి.నర్సింహారావు పిలుపు మేరకు జిల్లా ,డివిజన్,మండల ప్రతినిధులు ప్రధాన పోస్టు ఆఫీసుకు సైకిల్లపై వెళ్లి తమ డిమాండ్లను పోస్టు కార్డులపై రాసి ప్రధాన మంత్రి మోదీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలకు పోస్ట్ బాక్సులో పోస్టు కార్డులు వేశారు.ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడారు. తెలంగాణ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం చే గుర్తింపు పొందిన తమ డిమాండ్లను ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లు పరిష్కరించాలని కోరారు..సీనియర్ సిటీజేన్స్ కోసం ప్రత్యేక సంక్షేమ శాఖ కేంద్రంలో, రాష్ట్రంలో ఏర్పాటు చేయాలన్నారు. వృద్ధుల సమావేశ భవనం కోసం హైదరాబాద్ లో2 ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయించి,భవన నిర్మాణం కోసం రూ.10 కోట్ల నిధులు కేటాయించాలని ,ఆర్టీసీ బస్సుల్లో వృద్ధులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని,అన్నీ ప్రభుత్వ ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యసేవలు అందించాలన్నారు.అన్ని మున్సిపాలిటీల్లో వృద్ధుల కోసం వృద్ధాశ్రమాలు, సమీకృత డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పంపిన పోస్టు కార్డుల్లో కోరారు. పెన్షనర్ల కు ఆదాయపు పన్ను రద్దు చేయాలని, రైల్వే ఛార్జీల్లో సీనియర్ సిటీజేన్స్ కు ఆపివేసిన రాయితీలు పునరుద్ధరించాలని, తల్లిదండ్రుల, వృద్ధుల పోషణ సంక్షేమ చట్టము 2007 లో ప్రతిపాదించిన సవరణ బిల్లు 2019 ని కేంద్రం పార్లమెంట్ లో పెట్టి ఆమోదింప జేయాలని ప్రధాన మంత్రి మోదీని పోస్టు కార్డుల్లో కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు,ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, పి.హన్మంత రెడ్డి, ఎం.డి.యాకూబ్, జగిత్యాల పట్టణ అధ్యక్షుడు పి.సతీష్ రాజ్,కార్యదర్శి మానాల కిషన్,నాయకులు సింగం గంగాధర్,ఎం డి.ఇక్బాల్,సయ్యద్ యూసుఫ్,భీమయ్య,నారాయణ,దేవేందర్ రావు, ఇంద్రయ్య, కరుణ, విజయ లక్ష్మి, జిల్లా, డివిజన్ల, మండలాల, గ్రామాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పోలీసు అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సమన్వయంతో పనిచేయాలి: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**జగిత్యాల, జనవరి 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** నిందితులకు శిక్షపడుటలో పోలీసులతో పాటు పబ్లిక్ ప్రాసిక్యూటర్ల కీలకపాత్రని , పోలీసు అధికారులు,పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, సమన్వయంతో నేరస్థులకు ఖచ్చితంగా శిక్ష పడేవిధంగా కృషి చేయాలని సూచించారు. వివిధ ఘటనల్లో నిందితులపై నమోదైన కేసుల్లో ఎఫ్ఐఆర్ నమోదు మొదలు, కేసు విచారణ లో సదరు పోలీస్ అధికారులకు సూచన చేయడం, పోలీసు అధికారులు సాక్షులను సరైన పద్దతిలో ప్రొడ్యూస్ చేయు పద్ధతి, మొదలైన అనేక అంశాల్లో తీసుకోవలసిన జాగ్రత్తలు తీసుకుంటూ కేసుల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రధాన కేసుల్లో నిందితులకు జీవిత ఖైదుపడేలా కృషి చేసి శిక్షల శాతం పెరిగేలా పని చేయటం అభినదనియని అన్నారు. ఈ సందర్భంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్లు నూతన చట్టాలను అమలులో పోలీసు అధికారులకు ఏర్పడే సందేహాలను నివృత్తి చేశారు. గడిచిన సంవత్సర కాలంలో 64 కి కేసుల్లో నిందితులుగా ఉన్న వారికి జైలు శిక్షలు కోర్ట్ ద్వారా విదించడం కృషి చేసిన పీపీలు అభినందించి శాలువాతో సత్కరించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సమావేశంలో డిఎస్పీలు రఘు చందర్ రాములు, రంగారెడ్డి మరియు సి.ఐలు, ఎస్సైలు పాల్గొన్నారు

## పెండింగ్ కేసులను సత్వరం పరిష్కరించాలి: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**● రోడ్డు ప్రమాదాల నివరణపై అన్ని స్థాయిల అధికారులు మరింత దృష్టి సారించాలి ● పెట్రోలింగ్ వ్యవస్థను మరింత పటిష్ట పరచాలి**



**జగిత్యాల, జనవరి 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** సమస్యలను క్షేత్ర స్థాయిలో గుర్తించి ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించే విధంగా పోలీస్ అధికారులు, సిబ్బంది కృషి చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఈరోజు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నెలవారి క్రైమ్ మీటింగ్ సమావేశాన్ని నిర్వహించారు. గత నెలలో జరిగిన నేరాలపై చర్చించి పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పని చేయాలన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి చొరవ చూపించి వాటి సంఖ్యను తగించేలా కృషి చేయాలని అన్నారు. నేర నియంత్రణలో బాగంగా సొసైటీ పర్ పబ్లిక్ సేఫ్టీ లో బాగంగా ప్రతి పట్టణంలోని కాలనీల్లో,గ్రామాలలో, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేల ప్రజలకు, వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రమాదాల నివారణ కొరకు రోడ్డు భద్రతపై అవగాహన సమావేశాలు నిర్వహించాలని అన్నారు. దొంగతనాలు జరగకుండా రాత్రి పూట గస్తి బీట్‌లు, పెట్రోలింగ్ నిర్వహించాలని 100 కాల్ కి వెంటనే స్పందించి ఆపదలో ఉన్న వారికి తక్షణ సహాయం అందజేయలాని అన్నారు. విది నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అదికారులకు, సిబ్బందికి ప్రశంశ ప్రోత్సాహకాలు విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులను మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ యొక్క సమావేశంలో డిఎస్పి లు రఘు చంధర్, రాముల, రంగా రెడ్డి, మరియు %ణజ=దీ,ంఎ,జజూ%, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, ఆరిఫ్అలీఖాన్,రఫీక్ ఖాన్, రిజర్వ్ ఇనస్పెక్టర్ లు కిరణ్ కుమార్ ,వేణు మరియు సి.ఐ లు వేణుగోపాల్, రామ్ నరసింహారెడ్డి, రవి,నిరంజన్ రెడ్డి, కృష్ణ రెడ్డి, సురేష్ ,మరియు ఎస్.ఐ లు,%ణజ=దీ%, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## HUJకు సుధీర్ఘ చరిత్ర ఉంది

**● మీడియా డైరీ ఆవిష్కరణలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు**

**హైదరాబాద్, జనవరి 29(పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (HUJ) సుదీర్ఘ చరిత్ర కలిగి ఉందని, ఎందరో సీనియర్ పాత్రికేయులు ఈ సంఘంలో బాధ్యులుగా కొనసాగి, జర్నలిస్టులకు విశిష్ట సేవలందించిన జ్ఞాపకం ఉందని రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబులు కొనియాడారు.సమగ్ర మీడియా సమాచారంతో ప్రతి ఏటా జనవరి నెలలో హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (హెచ్.యూ.జే ) సంఘ ఆనవాయితీగా డైరీని ఆవిష్కరిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా 2025 మీడియా డైరీని మంగళవారం హెచ్.యూ.జే అధ్యక్షులు శిగ శంకర్ గౌడ్ అధ్యక్షతన హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ,ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి టియుడబ్ల్యూజే అధ్యక్షులు కె.విరాహత్ అలీ తో కలిసి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అనీల్ కుమార్ యాదవ్, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, షబ్బీర్ అలీ,ఎమ్మెల్సీ బలమూర్ వెంకట్, కార్పొరేషన్ చైర్మన్ ఫహీమ్ ఖురేషి,తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే)ఉప ప్రధాన కార్యదర్శి కల్మూరి రాములు, టియుడబ్ల్యూజే కార్యదర్శి వరకాల యాదగిరి, హెచ్ యూ జే కార్యదర్శి అబ్దుల్ హమీద్ షౌకత్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గౌస్ మోహియుద్దీన్, అనీల్, హెచ్.యూ.జే ఉపాధ్యక్షుడు ఇబ్రహీం తదితరులు హాజరయ్యారు.







## మౌని అమావాస్య సందర్భంగా అన్నదాన కార్యక్రమం

**సంగారెడ్డి,జనవరి 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** బుధవారం మౌని అమావాస్య సందర్బంగా.. సంగారెడ్డి లోని మోర్ సూపర్ మార్కెట్ వద్దగల లేబర్ అడ్డా వద్ద ఉదయం 8.30 లకు అమావాస్య అన్నదానం- అల్పాహారం కార్యక్రమంలో భాగంగా రోజువారి కూలీలకు 300 మందికి వేడి వేడి.. జొన్న రొట్టెలు, పప్పు.. ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో కొంపల్లి విద్యాసాగర్, పుల్లూరి ప్రకాష్, ఇరుకుళ్ళ ప్రదీప్ కుమార్, నామా భాస్కర్, నామా శ్రీనివాస్, బుస్స నాగరాజు, పోల మధు, కొత్త రవీందర్, చంద్రశేఖర్, చెన్న ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక సంఘంలో పదవి కాలం ముగించుకున్న చైర్పర్సన్ కౌన్సిలర్లకు కేటీఆర్ హరీష్ రావుల చిరు సన్మానం





**సంగారెడ్డి,జనవరి 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ సీఎం కేసీఆర్ , మాజీ మంత్రులు హరీష్ రావు , కేటీఆర్ ఆశీస్సులతో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ నాయకత్వంలో సదాశివపేట పట్టణ అభివృద్ధికి పాటు పడి ఇటీవల పదవీకాలం ముగించుకున్న సదాశివపేట మున్సిపల్ చైర్ పర్సన్ , వైస్ చైర్మన్, కౌన్సిల్ సభ్యులు హైదరాబాద్ లో హరీష్ రావు, కేటిఆర్ లను మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం వారిని శాలువాతో సన్మానం చేసి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అపర్ణ శివరాజ్ పాటిల్ , మాజీ వైస్ చైర్మన్ చింత గోపాల్ , సాతాని శ్రీశైలం, కంది ఇంద్రమోహన్ గౌడ్, విద్యాసాగర్ రెడ్డి, ముబ్బిన్ మొహియోధిన్, పిల్లిగుండ్ల వీరేశం, ఆత్మకూర్ నాగేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్

**తూ.గో,జనవరి 29 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఫిబ్రవరి 15వ తేదీ నాటికి గ్రామాల్లో ఉన్న అన్ని చెత్త సంపద కేంద్రాలు వినియో గంలోకి రావాలని లేకపోతే సంబంధితులపై చర్యలు తీసుకో వడం జరుగుతుందని పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ వీడియో కాన్ఫరెన్స్ లో హెచ్చరించారు.పంచాయతీరాజ్ కమిష నర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం ఎంపీడీవో నరేంద్ర రెడ్డి,ఈఓఆర్డి మేడపాటి సత్యనారాయణ రెడ్డి(ఎం ఎస్ ఎన్ రెడ్డి)ఆర్ డబ్ల్యుఎస్ ఏఈ గంగాధర్, పంచాయితీ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఉన్నారు. ప్రతి ఇంటి నుండి చెత్త సేకరించి సంపద కేంద్రంగా తరలించాలని క్రాప్ మిత్రాలను నియమించుకోవాలని ఆదేశించారు.అదేవిధంగా కిచెన్ వేస్ట్ ద్వారా తయారైన కంపోస్ట్ ఇంటి ఆవరణలో పండించే కూరగాయ మొక్కలకు వాడుకోవడం మంచిదని సూచించారు.అదే విధంగా కుమారప్రియంలో డిపిజిపి సభ బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్ ఎస్ ఎన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు డస్ట్ బిన్లు పంపిణీ చేశారు.

